## 26 క్రస్ట్‌గేట్లు ఎత్తివేత



నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్ జలాశయంకు ఎగువ నుండి వరద ప్రవాహం పెరుగుతుండటంతో జలాశయం నిండుకుండలా మారింది. జలాశయానికి వరద పోటెత్తింది. దీంతో ప్రాజెక్టు గరిష్టస్థాయికి చేరింది. దీంతో అధికారులు సిఈ శ్రీకాంత్‌రావు, ఎస్ఈ ధర్మలు ఉదయం 5గంటలకు 8గేట్స్ తెరచి నీటిని విడుదల చేశారు. ఈసారి రికార్డుస్థాయిలో 10గంటల తరువాత 26 గేట్లు తెరవడం ఇదే మొదటిసారి అని అధికారులు తెలిపారు.


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త







నల్లగొండ | సూర్యాపేట | యాదాద్రి భువనగిరి

శుక్రవారం 12 ఆగస్టు 2022 — 8 పేజీలు


## మాటల్లోనే కాని చేతల్లో లేని కెసిఆర్ ప్రభుత్వం

### బిజెపి రాష్ట్ర అద్యక్షులు బండి సంజయ్



బహిరంగ సమావేశంలో మాట్లాడుతున్న బిజేపి చీఫ్ బండి సంజయ్

**రామన్నపేట, ఆగస్టు11 ప్రభాతవార్త**

మాటల్లోనే కాని ఇచ్చిన హామిలను అమలుచేడంలో కేసిఆర్ ప్రభుత్వం విఫలమైందని బిజేపి రాష్ట్ర అద్యక్షులు బండి సంజయ్ తీవ్రస్థాయిలో ఆరోపించారు.బండి సంజయ్ చేపట్టిన మూడో విడత ప్రజా సంగ్రామ యాత్ర గురువారం రామన్నపేట మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూలమాలలు శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.యాత్రలో భాగంగా రైతులు, చిరుద్యోగులు, చేనేత కార్మికులను పరామర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే తహశీల్దార్ కార్యాలయం ఎదుట విఆర్ఎలు చేపట్టిన సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు.మండలకేంద్రంలోని జ్యోతిబాపులే విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పి ంచారు.అనంతరం సుభాష్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలను మోసగించి కేసిఆర్ కుటుంబ పాలన సాగిస్తున్నారని , కుటుంభసభ్యులకు కమిషన్లు కాంట్రాక్ ఇస్తేనే పనులు చకచకా జరుగుతాయని విమర్శించారు.కేసిఆర్ ప్రభుత్వం మాటల్లో ఉంది కాని చేతల్లో శూన్యమని, పేదలపట్ల కేసిఆర్ సర్కార్ కపట ప్రేమ చూపుతూ అరాచక పాలన సాగిస్తుందని పేర్కొన్నారు.తెలంగాణలో నిజాం పాలనను తలపిస్తున్న ఖాసిం చంద్రశేఖర్ రజ్వి అని నామకరణం చేశారు.సర్కార్‌కు ఎదురు తిరిగితే జైలుకు పంపుతారనే భయాన్ని ప్రజల్లో కలిగిస్తూ పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు.పెట్రోల్ డీజిల్ దరలు తగ్గించాలని కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటని, 30 రూపాయలు కమీషన్ తీసుకున్న కేసిఆర్ సర్కార్ దానికి బదులు చెప్పాలని సవాల్ విసిరారు. ఎంతోమంది ఆత్మబలిదాన మూలంగా సాధించుకున్న తెలంగాణలో కేసిఆర్, కేటిఆర్‌లు ఉద్యమం చేశారా అని ప్రశ్నించారు.రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, పంచాయతీలకు ఆర్ధిక సంఘం నిధులు, రైతు వేదికలు, స్మశానవాటికల పేరిట కోట్లాది రూపాయలు మంజూరు చేసిన ఘనత ప్రదాని నరేంద్ర మోడీకి దక్కుతుందని అన్నారు.నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఇంటికో ఉద్యోగం ఇస్తానన్న కేసిఆర్ ఈ నాడు మాట్లాడకపోవడం హాస్యాస్పదమన్నారు.ప్రభుత్వానికి వారదిగా ఉన్న వీఆర్ఎలు పంచాయతి సిబ్బంది పట్ల చూపడం తగదని వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.ఆదిలాబాద్ ఎంపి సోయం బాబురావు మాట్లాడుతూ గత తొమ్మిది రోజులుగా బిజెపి రాష్ట్ర అద్యక్షులు బండి సంజయ్ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజా సంగ్రామ యాత్ర నిర్వహించడం అభినందనీయమన్నారు.అయన యాత్రకు ప్రజలు వెన్నుదన్నుగా నిలవాలని పిలుపునిచ్చారు.నిరుద్యోగులపట్ల కపట ప్రేమను చూపుతూ మోసపూరిత ప్రకటనలు చేస్తున్న కేసిఆర్ సర్కారును గద్ది ది ంచకపోతే ప్రజలను నట్టేట ముంచుతారని తెలిపారు.రైతులు చేనేతలు దళితుల కోసం పాటుపడుతున్న ఏకైక ప్రభుత్వం నరేంద్రమోడి ప్రభుత్వం అని,ప్రజా సంక్షేమం కోసం భారిగా నిధులు వెచ్చించిన ఘనత ప్రదానిమంత్రి మోడీకే దక్కిందని తెలిపారు. ఈసందర్భంగా మండలానికి విచ్చేసిన బిజెపి రాష్ట్ర అద్యక్షులు బండి సంజయ్‌ని సంగిల్ విండో డైరేక్టర్, బిజెపి నాయకులు గజమాలతో సత్కరించి దట్టిని కట్టారు.ఈ కార్యక్రమంలో బిజెపి అద్యక్షులు శ్యాంసుందర్‌రావు,రాష్ట్ర ప్రదాన కార్యదర్శి బంగారు శృతి, ఆలేరు మాజి ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, ప్రదాన కార్యదర్శి నకిరేకంటి మోగులయ్య తదితరులు పాల్గొన్నారు.

**ప్లకార్డులతో కాంగ్రెస్ నేతల నిరసన.**

పెంచిన డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టి ఆద్వర్యంలో నాయకులు గురువారం ప్లాట్ కార్డులతో స్థానిక సుభాష్ సెంటర్‌వద్ద నిరసన తెలిపారు.పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని నాయకులను స్టేషన్‌కు తరలించారు.నిరసన తెలిపిన వారిలో మాజి ఎంపిటిసి సాల్వేరు అశోక్, పట్టణ అద్యక్షులు ఎండి జమీరుద్దీన్, నాయకులు ఎజాస్, మహబూబ్ అలి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో స్వతంత్ర భారత వజ్రోత్సవాలు

-ఫ్రీడం 2కెరన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే, జిల్లా ఉన్నతాధికారులు



**నల్లగొండ, ఆగస్టు 11 ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలో స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా ఫ్రీడం 2కెరన్ లో నల్లగొండ ఎమె ్మల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, ఎస్పీ రెమా రాజేశ్వరి, అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మలు పాల్గొన్నారు. ఎంతో మంది ప్రాణత్యాగాలతో దేశానికి స్వాతంత్రం వచ్చిందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. బ్రిటీష్ పాలనంలో దేశ ప్రజలు పడుతున్న ఇబ్బందులను, కష్టాలను గమనించిన మహనీయులు, ప్రజలకు స్వేచ్ఛా వాయువులు అందించడానికి తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారు. భారత దేశ స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకలలో భాగంగా గురువారం జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలో టూకె ఫ్రీడంరన్ నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయం నుండి కోమటిరెడ్డి ప్రతీక్ మెమోరియల్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల వరకు జరిగిన ఈ ర్యాలీని జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, జిలా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, ఎస్పీ రెమా రాజేశ్వరీ, అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మలు జెండా ఊపి ప్రారంభించారు. పట్టణ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, యువకులు పెద్దఎత్తున తరలివచ్చి జాతీయ జెండాను చేబూని 2కెరన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమె ్మల్యే మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు త్యాగం చేసిన వారి చరిత్రను ప్రస్తుత తరానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశ స్వాతంత్ర పోరాట చరిత్రను ప్రతి ఒక్కరికి తెలియజేయడానికి ముఖ్యమంత్రి కెసిఆర్ వజ్రోత్సవ వేడుకలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. 15రోజుల పాటు జరిగే వేడుకలలో భాగంగా రకరకాల కార్యక్రమాలతో పాటు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలనేది ముఖ్యమంత్రి కెసిఆర్ ఆకాంక్ష అని, అందులో భాగంగానే నేడు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో 2కెరన్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మహాత్మాగాంధీ శాంతియుత పద్దతుల్లో పోరాటం నిర్వహించి దేశానికి స్వాతంత్రం తీసుకవచ్చారని, నేడు దేశంలో ప్రజలంతా స్వేచ్ఛగా, సంతోషంగా జీవిస్తున్నారంటే అది మహనీయుల త్యాగలఫలమేనని అన్నారు. మహనీయుల కన్న కలలను నిజం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. వజ్రోత్సవ వేడుకలు ప్రజలందరివనీ, నేను అనే భావనను వదిలేసి మనం అనే భావనతో అందరూ ఈ వేడుకల్లో భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశంలో ముందున్నట్లుగా వజ్రోత్సవ వేడుకలలో తెలంగాణ రాష్ట్రంలో నల్లగొండ జిల్లా ముందుండాలన్నారు. 15రో జుల పాటు జరిగే వజ్రోత్సవ వేడుకల రోజువారి కార్యక్రమాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తమ పరిధిలో ఆయా కార్యక్రమాలపై ప్రజలకు సమాచారం అందించి అవగాహన కలిగించాలని కోరారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 2కెరన్ అద్భుతంగా సాగిందని బాగా నిర్వహించారంటూ పోలీస్‌శాఖను అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మున్సిపల్ కమీషనర్ రమణాచారి, సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నాయకులు పాలడుగు నాగార్జున, సలీం, దండం పల్లి సత్తయ్య, సయ్యద్ హాషం, తుమ్మల పద్మ, భూతం అరుణకుమారి, బిజెపి రాష్ట్ర నాయకులు గోలి మదుసూదన్‌రెడ్డి,బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఈ డిస్ట్రిక్ మేనేజర్‌గా గౌతమ్‌రెడ్డి



**నల్లగొండ, ఆగస్టు 11 ప్రభాతవార్త:**

నల్లగొండ జిల్లా ఈ డిస్టిక్ మేనేజర్‌గా ఒరుగంటి గౌతంరెడ్డి బాధ్యతలు చేపట్టారు. గౌతమ్‌రెడ్డి సూర్యాపేట జిల్లా నుండి నల్లగొండ జిల్లాకు బదిలీపై వచ్చారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన గౌతంరెడ్డిని జిల్లా మీసేవ సంఘం అధ్యక్షుడు పనసబోయిన చంద్రశేఖర్, ఉపాధ్య క్షుడు సురేందర్, కోశాధికారి యాగంటి నారాయణలు మర్యాదపూర ్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## దోషులను అరెస్టు చేయాలని ఎస్పీ కార్యాలయం ముందు ధర్నా

**నల్లగొండ టౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త:**



నల్లగొండ మండలం దోమలపల్లి గ్రామానికి చెందిన గాదె ముత్తయ్యను భయభ్రాంతులకు గురి చేయడంతో పురుగుల మందు సేవించి చావుకు కారకులైన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం బిఎస్‌పి ఆధ్వర్యంలో ఎస్‌పి కార్యాలయం ఎదుట రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్‌పి నియోజకవర్గ ఇన్‌చార్జీ చింత శివరామకృష్ణ మాట్లాడుతూ దోమలపల్లి గ్రామంలో గత ప్రభుత్వం హాయంలో ముత్తయ ్యకు ఇచ్చిన ఇంటిస్థలం విషయంలో ఆగ్రకులాలకు చెందిన నాయకులు ముత్తయ్యను వేదింపులకు గురిచేసి అతని చావుకు కారకులైన వారిని వెంటనే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలని డివ ాండ్ చేశారు. అతని కుటుంబానికి సరియైన న్యాయం చేసే విధంగా చూడాలన్నారు. దీనిపై స్పందించిన ఎస్పీ రెమా రాజేశ్వరీ డిఎస్‌పి నర్సింహరెడ్డిని పిలిచి దర్యాప్తును వేగవంతం చేసి దోషులను అరెస్టు చేయాలని కోరడంతో ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, సైదులు, నర్సింహ, చెన్నకేశవరావు, అనిల్‌కుమార్, బంధువులు ఉన్నారు.

## భారతీయులంతా ఐక్యతతో ముందుకు సాగాలిః ఎమ్మెల్యే



హాలియాలో ఫ్రీడం రన్ నిర్వహిస్తున్న దృశ్యం

హాలియా, ప్రభాతవార్త. అగస్టు 11ః

భారతీయులంతా ఐక్యమత్యతో ముందుకు సాగేందుకు జాతీయ జెండా దోహదం చేస్తుందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గురువారం హాలియా మున్సిపాలిటీలో ఫ్రీడం రన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో జాతీయ జెండాను ఒక్కోక్క జెండాకు 25 రూపాయల చొప్పున ఖర్చు వెచ్చించి చేనేత మగ్గాల కార్మికులకు ఉపాధి కల్పించేందుకు సీఎం కేసీఆర్ అలోచన చేశారన్నారు. రాష్ట్రంలో కోటి 20 లక్షల జాతీయ జెండానుల తయారు చేయించి ఉచితంగా పంపిణీ చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. జాతీయ భావాన్ని కలిగి ఉండి వజ్రోత్సవ కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం రన్‌లో ఉత్సాహంగా పాల్గొన్న యువలకులు, విద్యార్థులకు మెంమెటో, గోల్డ్ మెడల్స్‌లను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపాల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మ శంకరయ్య, మలిగిరెడ్డి లింగారెడ్డి, కమీషనర్ వీరారెడ్డి, సీఐ సురేష్‌కువ ార్, ఎస్.ఐ. క్రాంతికుమార్, నల్లగొండ సుధాకర్, వర్ర వెంకట్‌రెడ్డి, నల్లబోతు వెంకటయ్య, అన్నెపాక శ్రీను, ప్రసాద్‌నాయక్, కూరాకుల వెంకటేశ్వర్లు, దొరేపల్లి వెంకన్న, సురభి రాంబాబు, రావుల లింగయ్య, కూన్‌రెడ్డి నాగిరెడ్డి, డొనిమిక్, నడ్డి బాలరాజు, అంజనేయులు, నాగరాజు, రవీందర్, గోపినాయర్, యడవల్లి రాంబాబు, డాక్టర్ అమీద్, చీదళ్ల లింగయ్య, యాద ఈదయ్య, పాంపాటి శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వీఅర్‌ఏలది చారేడు జీతం బారేడు కష్టంః సీఐటీయు

హాలియా, ప్రభాతవార్త. అగస్టు 11ః

వీఅర్‌ఏలు గ్రామాల్లో ప్రజలకి ప్రభుత్వానికి వారధులుగా ఉంటూ చారేడు జీతంతో బారేడు కష్టం చేస్తున్నారని సీఐటీయు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మినారాయణ అవేదన వ్యక్తం చేశారు. గురువారం వీఅర్‌ఏలు నిర్వహిస్తున్న దీక్ష శిబిరాన్ని 18వ రోజు సందర్శించి మద్దతు తెలిపి మాట్లాడుతూ వీఅర్‌ఏలకు పేస్ క్రేలు తప్పనిసరిగా అమలు చేస్తామని వయోవృద్దుల వారసులకు వీఅర్‌ఏలుగా అవకాశం కల్పిస్తామని అర్హులైన వారంధరికి ప్రమోషన్లు కల్పిస్తామని 2017లో హామీలు ఇచ్చి 2020 సంవత్సరంలో అసెంబ్లీలో ప్రకటించి నేటికి అమలుకి నోచుకోకపోవడం దారుణమన్నారు. తక్షణమే ఇచ్చిన వాగ్దానాలను సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యాక్షులు అవుతా సైదులు, బరపటి అంజనేయులు, వెంకటేశ్వర్లు, బిక్షం, రేణుక, రాములు, వెంకటేశ్వర్లు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వజ్రోత్సవ వేడుకలు

తిరుమలగిరి సాగర్, అగస్టు 11, ప్రభాతవార్తః

మండల కేంద్రంలోని 75 సంవత్సరాల స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ రెమారాజేశ్వరి అదేశాల మేరకు స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ పెద్దపంగ బాబు అధ్వర్యంలో 2కే ఫ్రీడమ్‌రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీపీ భగవాన్‌నాయక్, ఎంపీడీవో అస్గర్‌అలీ, ఎంఈవో తరి రాము, టీఅర్‌ఎస్ మండల అధ్యక్షులు పిడిగం నాగయ్య, స్థానిక సర్పంచ్ శ్రవణ్‌కుమార్‌రెడ్డిలు హాజరయ్యారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, నగేష్, స్థానికులు అంజయ్య, ఎల్లయ్య, అంజిరెడ్డి, కుప్పాల అంజిరెడ్డి, కటికర్ల మల్లయ్య తదితరులు ఉన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలి

చిట్యాల రూరల్, ఆగస్టు 11 ప్రభాతవార్త

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అవుతున్న నేపథ్యంలో ప్రతి ఇంటిపై జెండాను ఎగురవేయాలని సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహ కోరారు. మండలలోని గుం డ్రాంపల్లి గ్రామంలో గురువారం గ్రామపంచాయితీ ఆవరణలో గ్రామస్తులకు జాతీయ జెండాలను పంపిణీ చేసి మాట్లాడారు. జాతీయ జెండా జాతి సమైక్యత, సమగ్రతకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కృష్ణయ్య, వార్డు సభ్యులు గోపగోని నర్సింహ, బుస్సు లింగస్వామి, ఆర్‌ఎస్‌ఎస్ అధ్యక్షుడు భీమిడి చిన్నవెంకటరెడ్డి, గ్రామస్తులు, నాయకులు మారగోని శివశంకర్‌గౌడ్, నమ్మల విజయ్‌కుమార్, కత్తుల యాదయ్య, బుస్సు వర ప్రసాద్, కొయగూర నర్సింహ, చెరుకు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### సుంకెనపల్లి ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో:

మండలంలోని సుంకెనపల్లి గ్రామంలోని పాతబస్తీలో ఉపసర్పంచ్ బాతరాజు రవీందర్ ఆధ్వర్యంలో గురువారం జాతీయ జెండాలను పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు గోశిక లక్ష్మీపతి, చిట్టిపోలు ధనుంజయ, ప్రభాకర్, బాతరాజు మహేష్, పోలేపల్లి మత్స్యగిరి, పంతంగి నర్సింహచారి, ఆంజనేయులు, రాఘవులు, శివ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య ద్విసప్తాహ వేడుకలు



చిట్యాల రూరల్, ఆగస్టు 11 ప్రభాతవార్త

సా ్వతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సా ్వతంత్ర్య వజ్రోత్సవ ద్విసప్తాహం వేడుకలను యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లోని ట్రినిటీ స్కూల్ విద్యార్థులు మండల పరిధిలోని పెద్దకాపర్తి గ్రామ శివారులోని మహాత్మా గాంధీ గుండిలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 75 మంది విద్యార్థులు 75 రకాలుగా గాంధీ వేషధారణలు వేశారు. విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు, నేతాజి సుభాష్ చంద్రబోస్, భారతమాత, ఝాన్సీ లక్ష్మీభాయి వంటి మహనీయుల వేషధారణలె పలువురిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఎస్ఎస్ఎఫ్ చైర్మన్ బసవరాజు శ్రీనివాసరావు, గాంధీ జ్ఞాన్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ గాంధీ మహాత్ముడు కలలు కన్న స్వరాజ్యం సాధించాలన్నారు. గాంధీ ఆశయాలను, అభిరుచులను విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. గాంధీ కల్మషం, కాలుష్యం లేని వాతావరణం కోరుకున్నాడన్నారు. విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కెవిబి కృష్ణారావు, ప్రిన్సిపాల్, డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు దేశభక్తిని చాటుకోవాలి




చిట్యాల, ఆగస్టు 11 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండాలను ఎగరవేసి దేశభక్తిని చాటుకోవాలని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పేర్కొన్నారు. వజ్రోత్సవాల్లో భాగంగా గురువారం మున్సిపాలిటీలో ఫ్రీడమ్ రన్ కార్యక్రమాన్ని ఆయన సిఐ శివరామిరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రజలందరూ మమేకమై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె సైదాబాబు, మున్సిపల్ వైస్‌చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కమీషనర్ రాం దుర్గారెడ్డి, కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, వనమా వెంకటేశ్వర్లు, జిట్టా నగేష్, పోకల దేవదాసు, జడల చిన్నమల్లయ్య, గోధుమగడ్డ జలంధర్‌రెడ్డి, ఇబ్రహీం, జిట్టా చంద్రకాంత్, చిత్రగంటి ప్రవీణ్, మార్నింగ్ వాకర్స్ పాల్గొన్నారు.

### నేతాజి యువజన సంఘం ఆధ్వర్యంలో వజ్రోత్సవ వేడుకలు

పట్టణంలోని సంతోష్ నగర్‌కు చెందిన నేతాజి యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం స్వతంత్ర భారత వజ్రోత్సవం సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పిలుపునిచ్చిన సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాలను కట్టారు. ఈ సందర్భంగా స్వతంత్రం కోసం ఉద్యమం చేసిన మేధావులను కొనియాడారు. వారి ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు గుండెబోయిన సైదులు, కొత్తపల్లి నర్సింహ, గుండెబోయిన శ్రీనివాస్, కొత్తపల్లి నవీన్, కొత్తపల్లి శ్రీనివాస్, జంగిలి సైదులు, కంబాలపల్లి సత్యనారాయణ, నామని చిన్న, సాగర్ల మహేష్, జాల సత్యనారాయణ, చింతపల్లి మల్లేష్, నారబోయిన శ్రీనివాస్, జంగిలి మహేష్, మేకల భిక్షం, గంజి ప్రవీణ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత

చిట్యాల, ఆగస్టు 11 ప్రభాతవార్త

వయోవృద్దుల భవన నిర్మాణం కోసం తగిన స్థలం కేటాయించాలని కోరుతూ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు పామనుగుల్ల అచ్చాలు గురువారం తహసీల్దార్ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోవృద్దుల భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించి వారిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మండల గౌరవ అధ్యక్షుడు కంపె మల్లయ్య, నాయకులు సాయ్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, కట్ట వెంకటేశం, ఊడ ుగు సత్తయ్య, ఒర్పు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తీజ్ సీత్లా పండుగ



తీజ్ పండుగ ఉత్సవాల్లో ఎంపీపీ భగవాన్‌నాయక్

తిరుమలగిరి సాగర్, అగస్టు 11, ప్రభాతవార్తః

తిరుమలగిరి మండలంలోని రంగుండ్లతండాలో ఎంపీపీ భగవాన్‌నాయక్ అధ్వర్యంలో గురువారం గిరిజనులు తీజ్ సీతల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గిరిజన చిన్నారులు, మహిళలు ప్రత్యేక గిరిజన సంప్రదాయ దుస్తులు ధరించి తొమ్మిది రోజులు ఉపవాసం ఉండి గోదుమ మొలకలకు నీళ్లు పోసి పెంచి పాడి పంటలు సమృద్ధిగా అభివృద్ధి చెందాలని, పెళ్లి కాని అమ్మాయిలకి మంచి భర్త దొరకాలని గిరిజన కుల దైవానికి మొలకలు సమర్పించుకున్నారు. ప్రకృతిని, వ్యవసాయాన్ని నమ్ముకుని జీవించే గిరిజనుల పంటలు సమృద్ధిగా పండాలని, పాడి పశువులు క్షేమంగా, అందరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటూ వనదేవతలను పూజించి సీత్లా పండుగ సంబురాలు జరుపుకున్నారు. తీజ్ ఉత్సవాల సందర్భంగా గిరిజనులు, మహిళలు, యువతులు గోదుమల మొలకలు బుట్టలను తీజ్ ప్రతిమలుగా భావించి వాటిని ఎత్తుకొని సంప్రదాయ నృత్యాలతో అనందంగా అట పాటలతో సందడి చేస్తూ తమ సంస్కృతి సంప్రదాయాలతో తీజ్ పండుగ వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నీలావతి, కోట్యానాయక్, ఝాన్సీ, లలిత, అమృత్, సర్ధార్, ఉప సర్పంచ్ బాబురావు, దారావత్ పంతు, బాలు, మంగ్తా, శ్రీను, పాండు, హరి తదితరులు ఉన్నారు.

## అర్హులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలి

చిట్యాల, ఆగస్టు 11 ప్రభాతవార్త

అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఉన్న వారికి ఇల్లు కట్టుకోవడానికి తగిన ఆర్థిక సహాయం అందించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో పేదల సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో గురువారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు వెంటనే పూర్తి చేసి పేదలకు పంపిణీ చేయాలని కోరారు. పేదలకు ఇండ్ల స్థలాల కొరకు కొనుగోలు చేసిన భూములను రైతు వేదికలకు, పల్లె ప్రకృతి వనాలకు, ఇతర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలకు కేటాయించడం అన్యాయమని విమర్శించారు. అర్హత కలిగిన వారందరికీ పెన్షన్లు మంజూరు చేయడంతో పాటు తెల్ల రేషన్ కార్డులు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. లేని పక్షంలో రాజకీయాలకతీతంగా ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య, మండల నాయకులు పామనగుల్ల అచ్చాలు, జిట్టా సరోజ, రుద్రారపు పెద్దులు, శీలా రాజయ్య, గుడిసె లక్ష్మీనారాయణ, అక్కనపల్లి నాగయ్య, ఎండి. నజీరుద్దీన్, పోకల బక్కమ్మ, ఎట్టమ్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాల పంపిణీ

చిట్యాల, ఆగస్టు 11 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో గురువారం మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి ఇంటింటికి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. అదే విధంగా 2వ వార్డులో కోనేటి కృష్ణ, 4వ వార్డులో జమాండ్ల జయమ్మ శ్రీనివాస్, 5వ వార్డులో జడల పూలమ్మ చిన్న మల్లయ్యయాదవ్, 6వ వార్డులో పందిరి గీత రమేష్, 7వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, 8వ వార్డులో జిట్ట పద్మ బొందయ్య, 9వ వార్డులో బెల్లి సత్తయ్య, 10వ వార్డులో సిలివేరు మౌనిక శేఖర్‌రెడ్డి, 11వ వార్డులో గోధుమగడ్డ పద్మ జలంధర్‌రెడ్డి, 12వ వార్డులో రెముడాల లింగస్వామిలు ఆయా వార్డులలోని కాలనీవాసులకు జాతీయ జెండాలను అందజేశారు. 75వ సా ్వతంత్ర్య దినోత్సవ వేడుకలను అందరు ఘనంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు

## నూతన వధూవరులకు ఆశీర్వాదం

చిట్యాల రూరల్, ఆగస్టు 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఎలికట్టె గ్రామానికి చెందిన టిఆర్ఎస్ యువజన నాయకుడు ఉయ్యాల ప్రశాంత్‌గౌడ్ సోదరి చిట్యాల మున్సిపల్ కేంద్రానికి చెందిన ఉయ్యాల విద్య మునుగోడు మండలం ఊకొండి గ్రామానికి చెందిన బోయపల్లి నరేష్‌గౌడ్‌ల వివాహం గురువారం శ్రీలక్ష్మి గార్డెన్స్‌లో జరిగింది. ఈ వివాహ వేడుకకు భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గొలనుకొండ దశరథ, మాజీ సర్పంచ్ సుంకరి యాదగిరి, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజు, ఉయ్యాల మల్లేశం, ఉయ్యాల కృష్ణయ్య, పంతంగి కరుణాకర్, దంతూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫ్రీడమ్‌రన్

–హాజరైన ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ భార్గవ్, డిఎస్పి
2కె రన్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు, చైర్మన్ భార్గవ్



మిర్యాలగూడ క్రైం, అగస్టు 11 ప్రభాతవార్త

స్వాతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా ఈనెల 9 నుండి 22 వరకు నిర్వహించే కార్యక్రమాన్ని పురస్కరించుకొని స్వాతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను తెలియజేసేందుకు గురువారం మిర్యాలగూడ డిఎస్పి వై.వెంకటేశ్వర్‌రావు అధ్వర్యంలో చేపట్టిన స్థానిక ఎన్ఎస్‌పి క్యాంపు నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు చేపట్టే ఫ్రీడమ్‌రన్‌ను ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి వై.వెంకటేశ్వర్‌రావు, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, వైస్ చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు, కమిషనర్ రవీందర్‌సాగర్, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, ఎంఇఓ బాలాజీనాయక్, మాజీ ఎఎంసి చైర్మన్ చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి బోగబెల్లి వెంకటరమణచౌదరి(బాబి), ఒన్‌టౌన్, టూటౌన్ సిఐలు మండవ శ్రీనివాస్‌గౌడ్, నిగిడాల సురేష్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బిఎల్అర్,ఎస్ఐ సుధీర్‌కుమార్, టిఅర్ఎస్ నాయకులు వింజం శ్రీధర్, లక్ష్మినారాయణ, సాధినేని శ్రీనివాస్‌రావు, గుడిపాటి సైదులుబాబు, గయాస్ షోయబ్, దినేష్, పిఇటి వెంకటేశ్వర్లుయాదవ్ వివిధ నాయకుల బాధ్యులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా భారత్ స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా గురువారం మిర్యాలగూడ పట్టణంలోని 42వ వార్డు కౌన్సిలర్ సత్యవేణిశ్రీనివాస్ వార్డు ప్రజలకు జాతీయ జెండాలను పంపిణీ చేశారు. అనంతరం చిన్నారులతో కలిసి ఇంటింటికి తిరిగి జాతీయ జెండాలు అందజేసి ప్రతి ఒక్కరూ జెండా ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారి మౌలానా, అర్‌పి శశికళ, శకుంతల, రేణుక, రామకృష్ణ, నరేష్, కన్నయ్య, ప్రేమ్‌కుమార్, దుర్గ, నాగమ్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ రూరల్:** భారత్ స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా గురువారం మిర్యాలగూడ మండలం అవంతీపురంలో రూరల్ సిఐ ముత్తినేని సత్యనారాయణ అధ్వర్యంలో 2కెరన్ కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్యఅతిధిగా హాజరైన మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. అవంతీపురం గిరిజన గురుకుల పాఠశాల నుండి చిల్లేపల్లి టోల్‌ప్లాజా 2కె ఫ్రీడమ్‌రన్ నిర్వహించారు. గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులకు అల్పాహారం పంపిణి చేసి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, మాజీ ఎఎంసి చైర్మన్ చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐలు నరసింహులుగౌడ్, ముత్యాల రాంమూర్తి, రైటర్ రాజారాంనాయక్, సిబ్బంది నవీన్‌రెడ్డి, శ్రీనివాస్, నాగయ్య, గోపమ్మ, అన్వర్, శేఖర్, టిఅర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, సర్పంచులు బారెడ్డి అశోక్‌రెడ్డి, చౌగాని బిక్షంగౌడ్, నూకల హన్మంతరెడ్డి, చిట్టిబాబునాయక్, పులి జగదీష్, విద్యార్థులు, పాల్గొన్నారు.

**త్రిపురారం:** భారత స్వాతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా గురువారం జాతీయ సమైఖ్యతను చాటే విధంగా నిర్వహించిన ఫ్రీడమ్‌రన్‌లో అధికారులు, అనధికారులు, అన్ని వర్గాల ప్రజలు ఉత్సవంగా పాల్గొన్నారు. మండలకేంద్ర శివారులోని శాంతినికేతన్ కళాశాల నుండి ప్రారంభమైన ఫ్రీడమ్‌రన్ ప్రధానకూడలికి చేరుకుంది. పాల్గొన్న ప్రజలందరు జాతీయజెండాను చేతబూని మానవహారంగా ఏర్పడి భారతమాతకు జై అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అనుముల పాండమ్మ, ఎస్ఐ జి.శోభన్‌బాబు, వైద్యాధికారి అర్.శంకర్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు నరేందర్, ఫామోజు వెంకటాచారి, మర్ల చంద్రారెడ్డి, సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, తహశీల్దార్ కెసి ప్రమీల, ఎంపిడిఓ అలివేలుమంగమ్మ, ఎపిఓ సూరానాయక్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ జెండాను చేతబూనిన ఎంపిపి సరళహన్మంతరెడ్డి, జడ్‌పిటిసి విజయసింహారెడ్డి, ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి

## దీర్ఘకాలిక రుణాలు సద్వినియోగం చేసుకోవాలి: చైర్మన్ శ్రీనివాస్

మిర్యాలగూడ రూరల్, అగస్టు 11 ప్రభాతవార్త

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్వర్యంలో రైతులకు అందిస్తున్న దీర్ఘకాలిక రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ సహకార సంఘం అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ బంటు శ్రీనివాస్ అన్నారు. గురువారం నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో 13మంది రైతులకు రూ.49.50లక్షల దీర్ఘకాలిక రుణాలు పాడిగేదెలు, గొర్రెల కొనుగోలుకు పంపిణీ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ ఇప్పటి వరకు సొసైటి పరిధిలో రూ.కోటి 65లక్షల 13వేల స్వల్ప కాలిక, రూ.70లక్షల దీర్ఘకాలిక రుణాలు పంపిణి చేసినట్లు పేర్కొన్నారు. ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, వరినాటు యంత్రాలు, మార్టిగేజ్ లోన్లు, బంగారు అభరణాలపై రుణాలు, ఎడ్యుకేషన్‌లోన్లు అందుబాటులో ఉన్నాయని, కావాల్సిన రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అదే విధంగా రైతులకు ఎరువులు, విత్తనాలు, జింకు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఇఓ మచ్చ లచ్చయ్య, డైరెక్టర్లు చిమట వెంకట్రామయ్య, జానకిరెడ్డి, వల్లాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో ప్రతిభచూపి ఉన్నతస్థాయి ఎదగాలి

మిర్యాలగూడ క్రైం, అగస్టు 11 ప్రభాతవార్త

గ్రామీణ క్రీడాకారులు క్రీడల్లో ప్రతిభచూపి ఉన్నతస్థాయికి ఎదగాలని మిర్యాలగూడ ఒన్‌టౌన్, టూటౌన్ సిఐలు మండవ శ్రీనివాస్‌గౌడ్, నిగిడాల సురేష్‌లు అన్నారు. ది తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జిల్లా స్పోర్ట్స్ అథారిటి వారి సహకారంతో ఎన్‌బిఅర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ అధ్వర్యంలో ఫ్రీడమ్ కప్-2022 జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా టిసిఎ, మోడిక్యూవ్ హాస్పిటల్ మధ్య జరుగుతున్న క్వాలిఫైయర్ మ్యాచ్‌ను ప్రారంభించడానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని టాప్‌వేసి మ్యాచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిఅర్ఎస్ యూత్ ప్రధానకార్యదర్శి సాధినేని శ్రీనివాస్‌రావు, టిఅర్ఎస్ నాయకులు చీదళ్ల శ్రీనివాస్, సీనియర్ క్రీడాకారులు ఎస్ఎస్‌వి ప్రభాకర్, అకిల్, నిర్వాహకులు కావాలి వెంకన్న, ఫ్రేజ్, రాజీవ్, రాజు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ ఆధ్వర్యంలో చైతన్య ర్యాలీ

మిర్యాలగూడ రూరల్, అగస్టు 11 ప్రభాతవార్త

స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా అధ్వర్యంలో గురువారం వినియోగదారుల చైతన్య ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద బ్యాంకు ఎస్‌బిఐ అన్నారు. ప్రజలకు బ్యాంకు సేవలు మరింత చేరువ చేసేందుకు విద్యా, వ్యవసాయ రుణాలతో పాటు అధునాతన వ్యవసాయ యంత్రాలకు, బియ్యం పరిశ్రమల స్థాపనకు రుణాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం రామకృష్ణ, చీఫ్ మేనేజర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని పొందాలి



కట్టంగూర్, ఆగస్టు 11 ప్రభాతవార్త

యువత స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని పొందాలని కట్టంగూర్ జడ్పీటిసి తరాల బలరామ్ పేర్కొన్నారు. గురువారం ఆయన జాతీయ రహదారిపై 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా కట్టంగూర్ పోలీసులు ఏర్పాటుచేసిన 2కె రన్‌ను స్థానిక ఎస్ఐ డి.విజయ్‌కుమార్, ఎంపిడిఓ పోరెండ్ల సునీతతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా బలరామ్ మాట్లాడుతూ 2కే రన్‌తో ప్రజల్లో జాతీయ భావాలు, స్వాతంత్ర సమరయోధులు త్యాగామూర్తుని అలవర్చుకొని వజ్రోత్సవాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నకిరేకల్ ఎఎంసి వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుర్రం సైదులు, సర్పంచులు వడ్డె సైదిరెడ్డి, నాయకులు అంతటి శ్రీను, చెరుకు నర్సింహ, నకిరె కంటి నర్సింహ, ముత్యాల లింగయ్య, కొమ్మనబోయిన సైదులు, ఎఎస్ఐ రాధారపు అంజయ్య, సిహెచ్ వెంకటయ్య, ఓగోటి వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది ఎస్.సైదులు,ఉదయ్‌కుమార్,అంజయ్య,నరేందర్, వెంకన్న,నాగరాజుపాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ పండుగ

కట్టంగూర్, ఆగస్టు 11 ప్రభాతవార్త

మండలకేంద్రమైన కట్టంగూర్‌తోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం ముత్యాలమ్మ అమ్మవారి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారికి నూతన కుండను తీసుకువచ్చి బోనంలో నైవేద్యాన్ని వండి, ఆలంకరించి ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి చీర,సారెలతో బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. కట్టంగూర్‌లో జరిగిన వేడుకల్లో జడ్పీటిసి తరాల బలరామ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి పూజల్లో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో నకిరేకల్ ఎఎంసి వైస్‌చైర్మన్ పోగుల నర్సింహ, ఉపసర్పంచి అంతటి శ్రీను,గౌడసంఘం అధ్యక్షులు కొంపెల్లి యాదయ్యగౌడ్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## నకిరేకల్‌లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో 2కె రన్



నకిరేకల్‌లో 2కె రన్ దృశ్యం.

నకిరేకల్, ఆగస్టు 11 ప్రభాతవార్త

ఫ్రీడమ్ 2కే రన్‌తో ప్రజల్లో జాతీయ భావాలు స్వతంత్ర సమరయోధులు త్యాగామూర్తుని అలవర్చుకోవాలి వజ్రోత్సవాల్లో భాగస్వాములు కావాలని నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. ఈమేరకు గురువారం ఆయన 2కె రన్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమం ప్రాముఖ్యత సమరయోధుల స్ఫూర్తి మహాత్మాగాంధీ, అల్లూరి సీతారామరాజు కొమరం భీమ్ మహానేత ఉద్యమ చరిత్ర గల వారి గురించి వివరించారు. స్వాతంత్ర్య వజ్రోత్సవాల వేడుకల్లో భాగంగా 2కె రన్‌ను ఇందిరాగాంధీ సెంటర్ నుంచి నకిరేకల్ బైపాస్ వరకు నిర్వహించారు. ఈకార్యక్రమంలో నకిరేకల్ సిఐ రాఘవరావు, ఎస్ఐలు రంగారెడ్డి, శంకర్, గోపికృష్ణ, ఏఎస్ఐ లింగయ్య, వైస్ చైర్మన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, నడికుడి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు సైదిరెడ్డి, నూనె వెంకటస్వామి, మున్సిపల్ కమిషనర్ బాలాజీ పాల్గొన్నారు.

## నకిరేకల్‌లో ఘనంగా శ్రావణమాస బోనాలు

నకిరేకల్, ఆగస్టు 11 ప్రభాతవార్త

నకిరేకల్ పట్టణ కేంద్రంలో శ్రావణమాసం సందర్భంగా ముత్యాలమ్మ పండుగను గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా దేవతకు మొదటి బోనం గుడి చైర్మన్ నడికుడి వెంకటేశ్వర్లు ప్రత్యేక బోనం సమర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో పాడిపంటలు పశుపక్షాదులు, ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మాజీ ఎమ్మెల్యే ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం, టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి దైద రవీందర్, రాష్ట్ర పిసిసి కార్యదర్శి కొండేటి మల్లయ్య, నూనె వెంకటస్వామి, చెరుకు లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ బాలాజీ,మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, వైస్ చైర్మన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, నకిరేకల్ పట్టణ అధ్యక్షులు యల్లపురెడ్డి సైదిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం మండలశాఖ అధ్యక్షునిగా జనార్ధన్

కొండమల్లేపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త

ఆర్యవైశ్య సంఘం మండలశాఖ అధ్యక్షునిగా పట్టణానికి చెందిన ఊరె జనార్ధన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం మండలకేంద్రంలో కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం మండలశాఖ నూతన కమిటీని గౌరవాధ్యక్షులు ఆలంపల్లి నర్సింహ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఆర్యవైశ్య సంఘం మండలశాఖ అధ్యక్షులుగా ఊరె జనార్ధన్ కార్యదర్శిగా గౌరు వెంకటేశ్వర్లు, కోశాధికారిగా చంద ధనుంజయ, యూత్ అధ్యక్షులుగా బూరుగు శ్రీకాంత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీ రెండు సంవత్సరాలపాటు కొనసాగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో నీలా లక్ష్మయ్య, వీరమల్ల వెంకటేశ్వర్లు, సముద్రాల ధనయ్య, బుచ్చింరాములు, శ్రీను, నర్సింహ, వెంకటేశ్వర్లు, లక్ష్మినారాయణ, రాములు, వెంకన్న, శ్రీధర్, కుమార్, జనార్ధన్ పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The General Public hereby informed that Chadala Joshua S/o. Chadala Nagabhushanam, aged about 34 years, Occ: Pvt. Employee, Resident of H.No.3-11-102/27, New Bhavani Nagar, Kapra, Mallapur, Medchal-Malkajgiri District, has approached the Shriram City Union Finance Ltd., Ameerpet Branch, Hyderabad., by put his documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections, Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **CHADALA JOSHUA S/O. CHADALA NAGABHUSHANAM,** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Open Plot bearing No.18, in Survey Nos.121/AA/3 & 120/E/1, admeasuring an area 200 Sq.Yds, Situated at **"SHIVA SAI NAGAR"** Rusthapur Village, M.Thurkapally Mandal, Under G.P., Rusthapur, Yadadri Bhauvanagiri District and bounded by: **BOUNDARIES FOR OPEN PLOT BEARING NO.18:** NORTH: 30' Wide Road, SOUTH: Plot No.19, EAST: 30' Wide Road, WEST: Plot No.12.

**Sd/- R.VENKATESHWAR RAO,**
Advocate
#5-3-29, Ramalayam Temple,
Kukatpally, Hyderabad-500 072.
**Cell: 8519985749, 9391093566.**

## పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో 2కె ఫ్రీడం రన్

**మునుగోడు రూరల్, ఆగస్టు 11 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 75వ స్వతంత్ర వజ్రోత్సవ వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలో పోలీస్‌శాఖ ఎస్ఐ దేవిరెడ్డి సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్ నుండి కమ్మగూడెం మేరిమాత విగ్రహం వరకు 2కె ఫ్రీడం రన్ కార్యక్రమము చేపట్టగా ఎంపిపి కర్నాటి స్వామియాదవ్, సర్పంచ మిర్యాల వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ భూక్యా యాకూబ్‌నాయక్‌లు పాల్గొని ప్రారంభించారు. అంబేద్కర్ చౌరస్తాలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలచే జాతీయ జెండాలతో బారి మానవహారం చేపట్టి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మండల ప్రజలకు భారత స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ్డు నాగరాజుగౌడ్, శ్రీనయ్య, మురళీమోహన్, ఏరుకొండ శ్రీనివాస్, ఈద శరత్‌బాబు, మాదగోని నరేందర్‌గౌడ్, ఐతగోని విజయ్‌గౌడ్, జంగిలి నర్సింహ, యాట రామస్వామి, పోలే రాజు, శంకర్‌రెడ్డి, పాలకురి అశోక్‌గౌడ్, బొమ్మిడికాయల కళ్యాణ్, వివిధ పాఠశాల విద్యార్థులు, మండల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నారగోని శ్రీనివాస్‌కు చెక్కు అందజేత

**మునుగోడు రూరల్, ఆగస్టు 11 ప్రభాతవార్త:**

గత కొన్ని రోజుల క్రితం మండల కేంద్రానికి చెందిన నారగోని శ్రీనివాస్ తాటిచెట్టుపై నుండి పడి గాయాలపాలైన కల్లుగీత వృత్తిదారునికి, రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ ద్వారా మంజూరైన 15వేల రూపాయల చెకును రాష్ట్ర తాటి కార్పోరేషన్ జూనియర్ అసిస్టెంట్ లోన్ సెక్షన్ ఆఫీసర్ పాముకుంట్ల రవీందర్‌గౌడ్, తెలంగాణ గౌడ్ సంక్షేమ సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డు నాగరాజుగౌడ్‌లు బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా నారగోని శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట మాదగోని నందర్‌గౌడ్, జిట్టగోని కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాల వెంకన్నయాదవ్‌ను పరామర్శించిన నారబోయిన రవి

**మునుగోడు రూరల్, ఆగస్టు 11 ప్రభాతవార్త:**

కొంపల్లి గ్రామ సర్పంచ్ జాల వెంకన్నయాదవ్ గారి తండ్రి జాల శివయ్య గత మూడు రోజు క్రితం పరమపదించగా విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ గురువారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల వైస్ ఎంపిపి అనంత వీణస్వామిగౌడ్, తెరాస యువజన నాయకులు జంగిలి నాగరాజు, తెరాస ప్రచార కార్యదర్శి బీసం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ

**మాడ్గులపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త:**

తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ అని తోపుచర్ల గ్రామపంచాయితీ సర్పంచ్ మంగ యాదయ్య, ఎంపిటిసి కత్తి కనకరెడ్డిలు అన్నారు. గురువారం మండలంలోని తోపుచర్ల తదితర గ్రామాల్లో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వనబోజనాలకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి, ఉపసర్పంచ్ గున్రెడ్డి మణెమ్మశ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు గమిని లక్ష్మమ్మ, గున్రెడ్డి గోపాల్‌రెడ్డి , గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు గడ్డం శ్యాంసుందర్‌రెడ్డి, గమిని నిరంజన్, కట్టా శ్రీనివాస్‌రెడ్డి, వేముల బక్కయ్య, గున్రెడ్డి నాగిరెడ్డి, ఎరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, బైరెడ్డి సైదిరెడ్డి, వల్లెపు వీరన్న, ఎల్లయ్య, సైదులు, రవి, తదితరులు పాల్గొన్నారు.

**వేములపల్లిలో...**

బోనాల పండుగను గురువారం వేములపల్లి మండల కేంద్రంతో పాటు శెట్టిపాలెం, సల్కునూర్, రావులపెంట, లక్ష్మీదేవిగూడెం గ్రామపంచాయితీలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పుట్టల సునితకృపయ్య, జడ్పిటిసి ఇరుగు మంగమ్మవెంకటయ్య, వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధనిశశిధర్‌రెడ్డి, సర్పంచ్‌లు చిర్ర మల్లయ్యయాదవ్, మజ్జిగపు పద్మసుధాకర్‌రెడ్డి, అంకెపాక రాజు, దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి, చెరుకుపల్లి కృష్ణవేణిసుమన్, ఎంపిటిసిలు చలబట్ల చైతన్యప్రవీణ్‌రెడ్డి, పల్లా వీరయ్య, గడ్డం రాములమ్మవెంకన్నయాదవ్, నంద్యాల శ్రీరాంరెడ్డి, మేక రవి తదితరులు పాల్గొన్నారు.

## వేములపల్లి ఎస్ఐగా శ్రీనివాస్

**వేములపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త:**

నూతన ఎస్ఐగా ఎన్ శ్రీనివాస్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ డి రాజును నల్లగొండ సిసిఎస్‌కు బదిలీ చేయగా సిసిఎస్‌లో పనిచేస్తున్న శ్రీనివాస్‌ను వేములపల్లి ఎస్ఐగా బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ రెమా రాజేశ్వరీ ఉత్తర్వులు జారీ చేశారు. నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు మండలంలో లా అండ ఆర్డర్‌ను అదుపులో ఉంచేందుకు స్టేషన్ పరిధిలోని ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు.

## అన్ని దానాలలో కన్నా అన్నదానం గొప్పది

**హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్టు 11 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన స్థానిక రిటైర్డ్ రెవిన్యూ ఉద్యోగి చిక్కుళ్ల ఇంద్రయ్య 22వ వర్ధంతి సందర్భంగా అపరంజి ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా 200మంది అనాథలు, యాచకులు, వృద్ధులు, వివిధ గ్రామాల నుండి హాస్పటల్‌కు వచ్చే పేదవారికి ఇంద్రయ్య కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం ఏరాప్టు చేశారు. ఈ కార్యక్రమాన్నిమున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, ఎంపిపి గూడెపు శ్రీనివాస్, జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రెవిన్యూశాఖలో చిక్కుళ్ల ఇంద్రయ్య ప్రజల, అధికారులు మన్ననలు పొందారు. అపరంజి ట్రస్ట్ ద్వారా నిరుపేదలకు, వృద్ధులకు, వికలాంగులకు, యాచకులకు అన్నదానం చేయడం పట్ల చిక్కుళ్ల ఇంద్రయ్య కుటుంబ సభ్యులను అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులుచిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, చిక్కుళ్ల నరసయ్య, చిక్కుళ్ల గోవిందు, అపరంజి ట్రస్ట్ చైర్మన్ మన్నూరి కాశయ్యలు పాల్గొన్నారు.

## ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంఅండ్ హెచ్‌వో

**తిరుమలగిరి ఆగస్టు 11 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్‌కోటాచలం ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నెలవారీగా అయ్యే సాధారణ కాన్పుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రులలో సాధారణ కాన్పులు చేయ కుంటే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతినెల 24 గంటలలో కేంద్రంలో నెలకు10 సహజకాన్పులునిర్వహించాలని ఆదేశించారు. ఆయన వెంట డాక్టర్ ప్రశాంత్‌బాబు, సిహెచ్‌వో బిచ్చునాయక్, సూపర్‌వైజర్ రామచంద్రు,స్వరూపకుమారి తదితరులున్నారు.

## వజ్రోత్సవాలను వైభవంగా నిర్వహించాలి

**మేళ్ళచెరువు ఆగస్టు 11 ప్రభాతవార్త**

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో గురువారం భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఫ్రీడం రన్ ర్యాలీ కార్యక్రమాన్ని పురవీధులలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు మాట్లాడుతూ వజ్రోత్సవ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, జడ్పిటిసి చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి,ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్, ఎస్ఐ సురేష్‌యాదవ్, తహసిల్దార్ కొల్లు దామోదర్‌రావు, గార్లపాటి వాసుదేవరావు, గురుస్వామితోపాటు ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫ్రీడం రన్‌కు అనూహ్య స్పందన

**నేరేడుచర్లటౌన్ ఆగస్టు 11 ప్రభాతవార్త**

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలలో భాగంగా గురువారం నేరేడుచర్లలో నిర్వహించిన ఫ్రీడంరన్‌కు అనూహ్య స్పందన లభించింది. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,రాజకీయ నాయకులు, పురప్రముఖులు, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి జాతీయ జెండాను చేతపట్టుకొని ఫ్రీడం రన్‌లో అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ రన్‌ను మునిసిపల్ కమీషనర్ ఎన్.వెంకటేశ్వర్లు ప్రారంభించగా మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, వైస్ చైర్మన్ చల్లా శ్రీలతారెడ్డి, ఎంపిపి లక్కుమళ్ల జ్యోతిభిక్షం, జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, వైస్‌ఎంపిపి తాళ్లూరి లక్ష్మీనారాయణ, ఎండివో శంకరయ్య, ఎస్ఐ నవీన్‌కుమార్, మున్సిపల్ మేనేజర్ అశోక్‌రెడ్డి, కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాశ్, నాగయ్య, ఏఈ ప్రవీణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎల్.శ్రీనివాసరావు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు నాగండ్ల శ్రీధర్, పారేపల్లి శేఖర్‌రావు, కె.నగేష్, చిత్తలూరి పెదసైదులు, ఆకారపు వెంకటేశ్వర్లు, ఇంజమూరి మల్లయ్య, కొమ్రరాజు నరేష్, కొమ్రరాజు వెంకట్, జానీ, శ్రీకాంత్, ఇంజమూరి రాములు, గంట సైదులు, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఎడవెల్లి వెంకటరెడ్డి, కందిబండ శ్రీనివాసరావు, రాగిరెడ్డి గోపాల్‌రెడ్డి, రెడ్డిమళ్ల వెంకటరమణారెడ్డి, కుంకు మోహన్, నిమ్మగడ్డ సుబ్బారావు,కందిబండ శ్రీనివాసరావు, వీరమళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనానికి యత్నం

**నేరేడుచర్లటౌన్ ఆగష్ట్ 11 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని వెంకటరామా టాకీస్ సమీపంలో గుర్రం వెంకటేశ్వరరావు ఇంటిలో గురువారందొంగతనానికి యత్నించినట్లు నేరేడుచర్ల ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపారు. గురువారం కుటుంబ సభ్యులు శుభకార్యానికి వెళ్లడంతో ఇంటిలో ఎవరు లేని విషయాన్ని గమనించిన గుర్తు తెలియని వ్యక్తులు ఇంటితాళం గడియను పగలకొట్టి గృహంలోకి ప్రవేశించి బీరువాను తెరిచి వెతికినట్లు తెలిపారు. దొంగతనం జరిగినప్పటికీ విలువైన వస్తువులు, నగదు ఏమీ పోలేదని పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి ఆగస్టు 11 ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి నిత్యకళ్యాణం కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. కళ్యాణాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాలనుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కళ్యాణంను తిలకించి తరించారు. అర్చకులు స్వామివారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం తీర్థప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## జీవన్‌దాన్ సంస్థ ద్వారా భాస్కర్‌రెడ్డి అవయవాలను దానం

**నేరేడుచర్లరూరల్ ఆగస్టు 11 ప్రభాతవార్త**

కొంతమంది మృతి చెందుతూ కూడా మరికొందరి జీవితాలకు జీవం పోస్తున్నారు. నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామానికిచెందిన కందుకూరి భాస్కర్‌రెడ్డి (38) ఇటీవల నిడమనూరు మండలం ముకుందాపురం గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తంహైద్రాబాద్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగాచికిత్స పొందుతుండగానే బ్రెయిన్ డెడ్ అయింది. బ్రెయిన్‌డెడ్ కావడంతో ఆస్పత్రి వైద్యసిబ్బంది కుటుంబ సభ్యులకు తెలపగా భాస్కర్‌రెడ్డి భార్య విజయలక్ష్మి, కుమారుడు వినయ్‌రెడ్డిలు జీవన్‌దాన్ సంస్థ ద్వారా భాస్కర్‌రెడ్డి అవయవాలను దానం చేశారు. భాస్కర్‌రెడ్డి మృతి చెందుతున్నా మిగిలిన కొందరికి అవయవాలు దానం చేసి వారి జీవితాలలతో వెలుగు నింపడంపట్ల కుటుంబసభ్యులను ఓదారుస్తూ కృతజ్ఞతలు తెలిపారు. గురువారం దిర్శించర్లలోభాస్కర్‌రెడ్డి అంత్యక్రియలు జరిపారు.

## విధుల్లో చేరిన ఫీల్డ్ అసిస్టెంట్లు

**తిరుమలగిరి ఆగస్టు 11 ప్రభాతవార్త**

మండలంలోని వివిధ గ్రామాలలో ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహించిన ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రభుత్వ ఆదేశాలతో గురువారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఎంపిడివో ఉమేష్‌చారి, ఎంపిపి స్నేహలతలు కలిసి విధుల్లో చేరుతున్నట్లు నియామకపత్రాన్ని అందజేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లను రాష్ట్ర ప్రభుత్వం గత 28 నెలల క్రితం విధుల నుండి తొలగించి తిరిగి విధుల్లోకి తీసుకుంటున్నట్లు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో విధుల్లో చేరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల అధ్యక్షుడు కాకర్ల రమేష్, గౌరవ అధ్యక్షుడు యాకూబ్, వెంకన్న, బిచ్చు, మంజుల, గీత, రామచంద్రు, చాంపు, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర ఉద్యమ చరిత్రను నేటి యువతకు చెప్పాలి

**జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్**

**సూర్యాపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త:**



స్వతంత్ర భారత ఉద్యమ చరిత్ర నేటి తరానికి తెలియ చేసేందుకే వజ్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఫ్రీడంరన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, ఎస్పీ రాజేంద్రప్రసాద్, మున్సిపల్ చైర్మన్ అన్నపూర్ణతో కలసి ఆయన పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించే వేడుకల్లో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగభూషణం, ఆర్‌డిఓ రాజేంద్రప్రసాద్‌కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఉప్పల లలితా ఆనంద్, తహసీల్దార్ వెంకన్న, మున్సిపల్ కమిషనర్ బి. సత్యనారాయణరెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థికి ఆర్థిక సాయం

**సూర్యాపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలోని 45వ వార్డుకు చెందిన నిరుపేద విద్యార్థి యం.డి నోమాన్(17) తండ్రి అలీ, మాసబ్ ట్యాంక్ హైదరాబాద్ పాలిటెక్నిక్ కళాశాలలో సీటు రావడంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో చదుకునే స్థోమత లేక ఆర్థిక సాయం కొరకు వార్డు ప్రజల కష్ట సుఖాలలో తోడుగా ఉంటూ ఆపదలో ఉన్న వారికి ఆపథబంధావునిగా ఆదుకొని అందరి ఆదారాభిమానాలు పొందుతున్న మనస్సున మహారాజు వార్డు కౌన్సిలర్ పావని కృపాకర్‌ని ఆశ్రయించగా వారు వారికి ఆర్థిక సాయంగా 10వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యం.డి అలీ, మట్టపల్లి శ్రీదర్, ముదులగారు కళ్యాణ్, రాపోలు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై ఆధ్వర్యంలో రన్‌వేను ప్రారంభించిన డీఎస్ఓ విజయలక్ష్మీ

**సూర్యాపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త:**



జిల్లా కేంద్రంలోని గ్యాస్ డీలర్స్, రెషన్ డీలర్లు ఇరుగు కోటేశ్వరి, తోట శ్యాం, పోలీజు శారద ఆధ్వర్యంలో నిర్వహించిన రన్‌వే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఎస్ఓ విజయలక్ష్మి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వా తంత్రం 75 సం. నిండిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల అనుసారం గు రువారం సివిల్ సప్లై ఆధ్వర్యంలో నిర్వహించి, స్వాతంత్ర త్యా గాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీఎం రాంపతి, ఎఎస్ఓ పుల్లయ్య, డీటీలు నాగలక్ష్మి, రాజశేకర్, రాంరెడ్డి, విజయశేఖర్, ఆర్ఐలు హసాన్ హ మ్మద్, ప్రసాద్, సివిల్ సప్లై సిబ్బంది, రేషన్ డీలర్ల పట్టణ అధ్యక్షుడు ఖాజామోహన్ ఉద్దీన్ , గ్యాస్ డీలర్ల సిబ్బంది,డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

**భూదాన్ పోచంపల్లి రూరల్, ఆగస్ట్ 11, ప్రభాతవార్త:**

విద్యార్థులు క్రమశిక్షణ తో విద్యనభ్యసించాలని సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు సామ రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం భూదాన్ పోచంపల్లి మండలం వంకమామిడి గ్రామంలో ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యార్థులకు టై బెల్ట్, షూ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, స్థానిక సర్పంచ్ బొడిగె శంకరయ్య, స్కూల్ చైర్మన్ లింగస్వామి, ప్రాథమిక, హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసులు, సంధ్యారాణి, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లయ్య కోఆప్షన్ సభ్యులు అబ్జాల్, మాజీ ఎంపిటిసి సూర్వి సత్యనారాయణ, నాయకులు చుక్క యాదయ్య, చెక్క నరసింహ, సత్యనారాయణ, రాములు, లింగస్వామి ,రమేష్, తిరుమలేష్, జైపాల్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**మోతె, ఆగస్టు11, ప్రభాతవార్త:**

తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వీఆర్ఏల సంఘం పిలుపు మేరకు గురువారం మోతె వీఆర్ఏల సంఘం ఆధ్వర్యంలో 18వ రోజు మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్, ఎంపీటీసీలు వీఆర్ఏలకు మద్దతుగా ఉండాలని వారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ ప్రకటించిన పేస్కేల్‌ను అమలు చేయాలని, అర్హులైన వీఆర్ఏలకు ప్రమోషన్, 55 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించేంతవరకు సమ్మెను కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షులు మేలినాటి సుకేష్, ఉపాధ్యక్షుడు ఇసరం రాంబాబు, కార్యదర్శి ఈరి వెంకటేశ్వర్లు, జానీ మియా, శ్రీను, శ్రీనివాస్ రెడ్డి, వసుమతి, మంజుల, పద్మ, రహీం పాష, ఉపేందర్, ముత్తయ్య, వెంకటనర్సు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ నూతన పాలక వర్గం ప్రమాణస్వీకారం

**భూదాన్ పోచంపల్లి రూరల్, ఆగస్టు 11,ప్రభాతవార్త:**

భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో దేవాలయ నూతన పాలకవర్గం గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. మున్సిపల్ చైర్మన్ చిట్టి పోలు విజయలక్ష్మి శ్రీనివాస్ సమక్షంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఆలయ చైర్మన్ అంకం యాదగిరి, ధర్మకర్తల మండలి సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. మాజీ ఎంపీపీ సార సరస్వతీ బాలయ్య గౌడ్, టిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి గునిగంటి మల్లేష్, నియోజవర్గ చేనేత సెల్ అధ్యక్షులు అంకం పాండు, ధర్మకర్తల మండలి ప్రతినిధులు భోగ రఘు, వనం ఉభయాకర్, చేరాల ప్రకాష్, గుర్రం రామకృష్ణ, బండి మహేష్, బొమ్మ హరి శంకర్, చిట్టి పోలు లక్ష్మీకాంత్, లింగాచారి, కార్తీక్, బాలరత్నం, ఇబ్రహీంపట్నం అంజయ్య, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు

**భువనగిరి, ఆగస్టు 11 ప్రభాతవార్త :**

కెసిఆర్ అసెంబ్లీలో ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి విధుల్లోకి తీసుకొంటామని ఇచ్చిన హామిని నెరవేర్చినందున ఫీల్డ్ అసిస్టెంట్ల తరపున సిఎం కేసిఆర్‌కు ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షులు బబ్బురి శంకర్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. గురువారం జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు జిల్లా వ్యాప్తంగా 336 మంది డిఆర్‌డిఓ కార్యాలయంలో రిపోర్ట్ చేసి విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 29 నెలల నుండి విధుల నుండి పక్కన పెట్టిన ప్రభుత్వం తిరిగి ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ల ఆర్దిక ఇబ్బందులు, ఎదుర్కొంటున్న పరిస్థితుల దృష్ట్యా అసెంబ్లీలో ముఖ్యమంత్రి కెసిఆర్ తిరిగి విధుల్లో తీసుకుంటామని హామి ఇవ్వడంతో రాష్ట్ర మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు సిఎం కెసిఆర్, ఎర్రబెల్లి దయాకర్‌రావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంకల సిద్దిరాజు, వివిద మండలాల ఫీల్డ్ అసిస్టెంట్లు చాంద్ పాషా, బైరగోని రమేష్, సుదాకర్, వాణి, బాగ్యలక్ష్మి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవం వేడుకల్లో ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలి

**దేవరకొండ, ఆగస్టు 11, ప్రభాతవార్త:**

75 సంవత్సరాల వజ్రోత్సవం వేడుకలలో ప్రతి ఒక్కరు బాగా స్వాములు కావాలని, ప్రతి ఒక్కరి ఇంటిపైన జాతీయ జెండా ఎగరవేసి దేశభక్తిని చాటుకోవాలని మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ అన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా గురువారం దేవరకొండ పట్టణంలో ఉదయం సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఫ్రీడమ్ 2 కేరన్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు, ప్రజల్లో దేశభక్తి ఐక్యత పెంచేందుకు 15 రోజులపాటు నిర్వహిస్తున్న వజ్రోత్సవ వేడుకల్లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్విటి, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, ఎంపీడీవో శర్మ, ఎంపీపీ జాన్ యాదవ్, పున్న వెంకటేశ్వర్లు, ఏవో రవికుమార్, రాజ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్ తాళ్ల శ్రీధర్ గౌడ్, జయ ప్రకాష్ నారాయణ, కృష్ణ కిషోర్, ఎక్సైంజి డిపార్ట్మెంట్, ఐసిడిఎస్ డిపార్ట్మెంట్, మండల మహిళా సమాఖ్య సిబ్బంది ,వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కళాకారులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూర్(ఎస్)లో..**

(75) సంవత్సరాల స్వాతంత్ర వేడుకలను పురస్కరించుకొని, రాష్ట్రవ్యాప్తంగా జరుపుకుంటున్న స్వాతంత్ర భారత వజ్రోత్సవాల్లో గురువారం ఆత్మకూరు (యస్) మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా ఆత్మకూరు (యస్) యం.పి.పి మర్ల స్వర్ణలత చంద్రారెడ్డి ఆత్మకూరు (యస్) సర్పంచ్ తంగెళ్ల వీరారెడ్డి, పి.ఏ.సి.యస్ ఛైర్మెన్ కొనతం సత్యనారాయణ రెడ్డి, యధావెందర్ రెడ్డి, య.పి.డి.వో మాల్సూర్ నాయక్, యం.ఇ.వో సంజీవ్, ఆత్మకూరు (యస్) యం.పి.టి.సి మీర్యల వెంకటరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, మండల ప్రజా పరిషత్ సిబ్బంది , ట్రైనింగ్ పోలీస్ విద్యార్థులు మరియు మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంత చేయడం జరిగింది.

**తుంగతుర్తిలో....**

బ్రిటీష్ పాలకుల కబంధహస్తాల నుండి భారత దేశ ప్రజలు స్వేచ్ఛ వాయువులు పీల్చుకొని 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భారతావని వజ్రోత్సవాలు నిర్వహించడం సంతోషకరం అని స్థానిక సీఐ నాగార్జున గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వజ్రోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఫ్రీడమ్ రన్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ ఫ్రీడం రన్ కార్యక్రమంలో స్థానిక ఎస్సై బీ డానియల్ ,ఎంపీడీవో భీమ్ సింగ్ నాయక్, ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్య, సిపిఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టగడుపుల అనోక్ తో పాటు మీడియా మిత్రులు, వివిధ కార్యాలయాల ఉద్యోగులు, విద్యార్థులు ఉపాధ్యాయులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**నాగారంలో.....**

భారత స్వతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రీడమ్ రన్‌ను గురువారం నాగారం మండల కేంద్రంలో ఎస్సై ముత్తయ్య ప్రారంభించినారు.ఈ కార్యక్రమంలో నాగారం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య. తిరుమలగిరి మార్కెట్ వైస్ చైర్మన్ అంబయ్య, బాల మల్లు వెంకన్న, చిలుకూరి చిరంజీవి, తిగుళ్ల యాదగిరి, టిఆర్ఎస్వి మండల అధ్యక్షులు ఈదుల కిరణ్, పోలీస్ సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, టిఆర్ఎస్వి నాయకులు ప్రజలు రైతులు పాల్గొన్నారు.

**పెన్ పహాడ్‌లో...**

ప్రజల్లో జాతీయతా భావాన్ని పెంపొందించి స్వాతంత్ర్య సమభావాన్ని తెలియపర్చడం కోసమే ఫ్రీడమ్ రన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎస్సై బత్తిని శ్రీకాంత్ గౌడ్ అన్నారు. పోలీస్ శాఖ ఆదేశాల మేరకు 75 వ వజ్రస్వాతంత్ర్యదినోత్సవ, వారోత్సవాల్లో భాగంగా స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన కూడలి నుండి మాచారం క్రాస్ రోడ్డు వరకు జాతీయ జెండాలతో గురువారం చేపట్టిన ఫ్రీడమ్ రన్ కార్యక్రమాన్ని తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో వెంకటాచారితో కలిసి ప్రారంభించి మాట్లాడారు, ప్రతి ఒక్కరూ స్నేహ భావం కలిగి ఉండాలని భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చిన అమర వీరులను త్యాగాలను మననం చేసుకోవాలి తెలిపారు. ఈ నెల 13న అన్ని గ్రామాల్లో ఫ్రీడమ్ రన్ కార్యక్రమాన్ని చేపట్టాలని, అదేవిధంగా 16న అన్ని గ్రామాల్లో సామూహిక గీతాలాపన చెయ్యాలని, 18న ఫ్రీడమ్ కప్‌లో భాగంగా క్రీడా ఆశక్తి కలిగిన క్రీడాకారులకు మండల, జిల్లా స్థాయిలో వివిధ రకాల క్రీడలను నిర్వహించనున్నట్టు తెలిపారు. అంతకుముందు మండల కేంద్రంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దింగరి యుగేందర్,ఎంపీవో నరేశ్,ఆర్ ఐ సుందరి మట్టయ్య , మండల కోఆప్షన్ సభ్యులు షేక్ రఫీ, పీఏ సీఎస్ వైస్ చైర్మన్ రమేష్ గౌడ్, సర్పంచులు చెన్ను శ్రీనివాసరెడ్డి, షేక్ షెరీఫ్ ఉద్దీన్, బొల్లక సైదమ్మ బొబ్బయ్య, ఎంపీటీసీ కొండేటి పవన్, నాయకులు బండి రామకృష్ణారెడ్డి, వగ్గు గోపి, గూడెపూడి రవి, వగ్గు వెంకన్న, రణపంగ సైదులు, నారాయణ రామచంద్రారెడ్డి, లక్ష్మీ కాంతారావు, మామిడి పరంధాములు, శ్రవణ్, ఆయా గ్రామాల యువకులు, వివిధ సంఘాల నాయకులు విద్యార్థిని, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఫ్రీడం రన్ విజయవంతం

**హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 11 ప్రభాతవార్త**

75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆజాదీకా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం పోలీస్‌శాఖ ఆధ వ్యర్యంలో నిర్వహించిన ఫ్రీడం రన్ కార్యక్రమం విజయవంతం అయింది. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సిహెచ్ఎన్.మూర్తి, ఆర్‌డివో వెంకారెడ్డి, సిఐ రామలింగారెడ్డిలు పాల్గొని ఫ్రీడం రన్ ప్రారంభించి మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర ్యం వచ్చి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా నిర్వహిస్తున్న అమృత మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఒక్కరు దేశ సమగ్రతను కాపాడుతూ ఐకమత్యంగా ఉండాలన్నారు. పొట్టి శ్రీరాములుసెంటర్ నుండి ఇందిరచౌక్ వరకు నిర్వహించిన ఫ్రీడం రన్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ జక్కులనాగేశ్వరరావు, ఎంపిపి గూడెపు శ్రీనివాస్, ఎస్ఐ వెంకటరెడ్డి, కౌన్సిలర్లు, సామాజిక కార్యకర్తలు, యువతీ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

**చింతలపాలెంలో...**

నాటి బ్రిటిష్ పాలకుల కంబంధ హస్తాల నుండి భారతదేశ ప్రజలు స్వేచ్ఛావాయువులు పీలుచ్చకునేందుకు పోరాడిన స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను నేటి తరానికి తెలియజేప్పేందుకు భారతావని వజ్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఎంపిపి కొత్తమద్ది వెంకటరెడ్డి అన్నారు. 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా గురువారం ఉదయం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి గుడిమలాక్కపురం వరకు 2కే ఫ్రీడం రన్ నిర్వహించారు. ఈ కార్య క్రమ ంలో పాల్గొన్న ఎంపిపి మాట్లాడుతూ 15 రోజులపాటు నిర్వహిస్తున్న ఈ భారతావని వజ్రోత్సవాలలో రాష్ట్ర వ్యా ప్తంగా ప్రతిరోజు ఒక కార్య క్రమాన్ని నిర్వహిస్తు స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేసుకోవాలని ఆయన తెలి పారు. ఒక్కొక్క స్వాతంత్ర్య సమరయోధునికి ఒక్కో చరిత్ర ఉందన్నారు. వారు చేసిన ఉద్యమాలను, స్వాతంత్ర్యం రావడానికి చేసిన త్యాగాలను నేటి తరానికి గుర్తు చేసేందుకే ఈ వజ్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు సాతంత్ర్య ఉద్యమ చరిత్రను గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ రంగాచారి,వైస్ ఎంపిపి శ్రీనివాసరావు, మండలపార్టీ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, ఎంపిడివో గ్యామానాయక్, ఎస్ఐ కృష్ణారెడ్డి, ఎంపిటిసి సైదిరెడ్డి, నాయకులు భాగ్యరెడ్డి, అమీర్‌సాబ్, పప్పుజాన్, మోహన్‌రెడ్డి, గోవిందరెడ్డి, వెంకట రంగారెడ్డి, నర్సింహారెడ్డి, గురవారెడ్డి, గులాం హుస్సేన్, వెంకట్, ఉదయ్, నాగేశ్వరరావు, బాలచంద్రుడు, పెద్దలు, చిన్నలు, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

**తిరుమలగిరిలో.....**

తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలో, మున్సిపాల్టీకేంద్రంలో స్వతంత్ర్య భారత వజ్రోత్సవ కార్యక్రమాల లో భాగంగా ఫ్రీడం రన్ నిర్వహించారు. పాత గ్రామం నుండి తెలంగాణ చౌరస్తా వరకు జాతీయజెండాను పట్టు కొని ఫ్రీడం రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్టీ కమీషనర్ దండు శ్రీను, డిఎంహెచ్‌వో కోటాచలం, ఎంపిడివో ఉమేష్‌చారి, నాగారం సిఐ రాజేష్, ఎస్ఐ శివకుమార్, ఎంపిపి స్నేహలత, మున్సిపాల్టీ వైస్ చైర్మన్‌రఘునందన్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ ప్రియలత, పట్టణ ప్రజలు, యువకులు తదితరులునా న్నరు.

**మఠంపల్లిలో.....**

ఆజాదీకా అమృత్ మహోత్సవం కార ్యక్రమంలో భాగంగా మఠంపల్లి పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గురువారం ఫ్రీడం రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిపి ముడావత్ పార్వతి, ఎంపిడివో జానకిరాములు ఈ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, స్వచ్ఛంద సేవాసంస్థలు,అని న్నవర్గాల ప్రజలు కార్య క్రమంలో పాల్గొని జాతీయ జెండాలతో ఫ్రీడం రన్‌లో పాల్గొన్నారు. మఠంపల్లి ఎస్ఐ పి.రవి ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాల వేడుకలలో భాగంగా ప్రభుత్వం ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం, ఈ ఉత్సవాలలో ప్రతి ఒక్కరు భాగసా ్వములు కావడం, ఫ్రీడం రన్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పాఠశాలల ప్రధానోపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**చింతపల్లిలో.....**

75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత ్వం నిర్వహిస్తున్న వజ్రోత్సవకార్యక్రమాలలో భాగంగా చింతపల్లి పోలీస్‌శాఖ, ప్రజాప్రతినిధులు ఘనంగా ఫ్రీడం రన్ కార ్యక్రమాన్ని చేపట్టారు. చింతపల్లి పోలీస్‌స్టేషన్ నుండి ఎక్స్‌రోడ్డు వరకు ఫ్రీడం రన్ చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయా కార్యాలయాల ముందు వనసంరక్షణ, చెట్లునాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అదేవిధంగా జాతీయ జెండాలతో పెద్ద ఎత్తున ఫ్రీడం రన్ కార ్య క్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ ఇ.రమే ష్, జిల్లా మహిళ శిశుసంక్షేమశాఖ స్టాండింగ్ కమిటి చైర్మన్ కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క రు జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని, ప్రతి ఇంటిపై జాతీయ జెండాలు ఎగుర వేయాల ని సూచించారు. తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం పల్లెల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని, గాంధీజీ కలలు గన్న స్వరాజ ్య ం సాకారం చేయడానికి ము ఖ్యమంత్రి కెసిఆర్ శ్రమిస్తున్నారన్నారు. నేటి సమాజంలోని ప్రతి ఒక్కరు అన్ని రంగాలలో రాణించాలని ఆమె కోరారు. మహిళలు, పురుషులు తమ హక్కులను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రాజు, ఎంపి పి భవాని పవన్‌కుమార్, స్థానిక సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, ఎంపిటిసి వరలక్ష్మి, టిఆర్ఎస్ మండలపార్టీ అ ధ్యక్షుడు డి.చంద్రశేఖర్‌రెడ్డి, వి.రవి, పలు గ్రామాల సర ్పంచులు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మూసి కాలుష్యంపై సిపిఎం పోరుయాత్ర

భువనగిరి, ఆగస్టు 11 ప్రభాతవార్త :




మూసి జల కాలుష్యం నుండి విముక్తికై మూసి ఆయకట్ట ప్రాంతాల్లో గోదావరి, కృష్ణా జలాల సాధనకై ఆగస్టు 21 నుండి 28 వరకు సిపిఎం ఆధ్వర్యంలో పోరుయాత్ర నిర్వహించనున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ పేర్కొన్నారు. స్థానిక సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూసి పరివాహక ప్రాంతం ప్రక్షాలన చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. జిల్లాలో మూసి పరివాహక ప్రాంతం జీవనాన్ని దెబ్బతీసే మూసి జల కాలుష్యానికి వ్యతిరేకంగా జరుగు పాదయాత్రను ప్రజలు, రైతులు సహకరించాలన్నారు. అలాగే వలిగొండ మండలం గోకారం చెరువును ఫీడర్‌చానల్‌తో నింపి గొకారం చెరువు మినీ రిజర్వాయర్ చేయడం ద్వారా రామన్నపేట పరిసర ప్రాంతాలకు గోదావరి జలాలు అందే అవకాశం ఉందన్నారు. అలాగే పహిల్వాన్‌పురం చెరువును మినీ రిజర్వాయర్ చేయడం ద్వారా వలిగొండ, మోటకొండూర్, ఆత్మకూర్, మోత్కూర్, అడ్డగూడూర్ వరకు నీరు అందుతుందని అన్నారు. కాళేశ్వరం నీటిని షామీర్‌పేట చెరువు నుండి రాంపల్లి, ఏదులాబాద్ నుండి పిల్లాయిపల్లి కాల్వలోకి తేవాలన్నారు. ఇటీవల బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ముఖ్యమంత్రికి మూసి నీరు అంటూ చేసిన యాత్ర పట్ల స్పందిస్తూ మూసి పరివాహక ప్రాంతం కాలుష్యంతో దెబ్బతిన్నదని దీని ద్వారా పంట పొలాలు కాలుష్యమై మత్స్య సంపద కూడా పూర్తిగా దెబ్బతిన్నదన్నారు. వెంటనే మూసి ప్రక్షాలన చెపట్టాలని డిమాండ్ చేశారు. మూసి నీటిని ప్రధానమంత్రి, కేంద్రమంతి కిషన్‌రెడ్డి, ముఖ్యమంత్రి కెసిఆర్ గవర్నర్‌కు పంపించనున్నట్లు తెలిపారు. ఈ యాత్రకు ఈ నెల 21న సిపిఎం రథసారధి తమ్మినేని వీరభద్రం పాల్గొని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కొండమడుగు నర్సింహ, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాల్‌రాజు, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, కల్లూరి మల్లేశం, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కరపత్ర ఆవిష్కరణ నిర్వహించారు.

# ఆజాదికా అమృత్ మహోత్సవ్

భువనగిరి, ఆగస్టు 11 ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎండి.మహమూద్ ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్రమోడి పిలుపు మేరకు దేశవ్యాప్త ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా గురువారం ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ జెండాల పంపిణి కార్యక్రమాన్ని పట్టణంలోని మీనానగర్ కాలనీలోని మదీనా ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో పంపిణి నిర్వహించారు. ఈ సందర్భంగా మహమూద్ మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజి మున్సిపల్ చైర్మన్ సుర్వి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, నరేష్, స్కూల్ కరస్పాండెంట్ వాహిదా సుల్తాన, ప్రిన్సిపాల్ సాహెదా బేగం తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లోకి ఫీల్డ్ అసిస్టెంట్లు

గుండాల, ఆగస్టు 11 ప్రభాతవార్త :

గత మూడేళ్లగా నిరీక్షణ చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు ఎట్టకేలకు గురువారం ఎంపిడిఓ సమక్షంలో విధుల్లో చేరారు. ఉద్యగ భద్రత కల్పించాలని కోరుతూ ఆందోళన చేసిన తరుణంలో ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్లను గత మూడేళ్ల క్రింద విధుల నుండి తొలగించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం తిరిగి గురువారం ఎండిఓ శ్రీనివాస్‌రావు సమక్షంలో విధుల్లోకి తీసుకున్నారు. సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని ఎండిఓ వారిని ఆదేశించారు.

# ఆలేరులో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

గుండాల, ఆగస్టు 11 ప్రభాతవార్త :

ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఈరసరపు యాదగిరిగౌడ్ దీమా వ్యక్తం చేశారు. గురువారం మండలంలోని పెద్దపడిశాల గ్రామంలో నిర్వహించి పార్టీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులుగా ఆకుల అంజనేయులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఆకుల ఉదయ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ లింగాల బిక్షం, నాయకులు ఏలూరి రాంరెడ్డి, విశాలాక్షి, పంజాల ప్రమోద్, ప్రసాద్, ఆకుల మల్లయ్య, ఆకుల మహేందర్, గుండు మాధవి, ప్రదీప్, బిక్షం, నరేష్, మహేష్, అశోక్‌రెడ్డి, సోమయ్య, పరుషరాములు, మహ్మద్ పాష తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

ఆత్మకూర్(ఎం), ఆగస్టు 11 ప్రభాతవార్త :

మండల కేంద్రంలో గురువారం రాఖీ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునితామహేందర్‌రెడ్డి పాల్గొన్నారు. మండల కేంద్రంలోని రాఖీ షాపుల్లో రాఖీలు కొనుగోలు చేశారు. రాఖీ పండుగ గురించి మహిళలకు వివరించారు.

# పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే మా లక్ష్యం

బొమ్మలరామారం, ఆగస్టు 11 ప్రభాతవార్త :

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే తమ లక్ష్యమని ఇమానియన్ బిజినెస్ స్కూల్ ఎయిమ్ ఏషియా చైర్మన్ డాక్టర్ పిషప్ జోయబ్ అన్నారు. గురువారం మండలంలోని సోలిపేట గ్రామంలో ఉన్న తమ కాలేజీలో నూతనంగా డిగ్రీ కళాశాలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అదించడమే తమ లక్ష్యమని చాలా మంది నిరుపేదలు డబ్బులు లేక పై చదువులు చదువుకోలేకపోతున్నారని వారికోసమే కళాశాలను ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతరం కాలెజి డైరెక్టర్ తనూజ్ గౌరవ్ మాట్లాడుతూ హాజీపురం ఘటన తమను ఎంతో కలచివేసిందని, ఆడపిల్లలకు భద్రత కల్పించాలనే ఉద్దేశ్యంతో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేశామని మండలంలోని విద్యార్థులకు రవాణా సౌకర్యం కూడా ఉచితంగా ఇస్తామని బోజనం ఏర్పాటు చేస్తున్నామని కేవలం చదువుకోవడానికి మాత్రమే విద్యార్థులు రవాలని తెలిపారు. మొదటి సంవత్సరంలో బికాం కంప్యూటర్స్, బిబిఏ కోర్సులు ప్రారంభిస్తున్నామని వచ్చే సంవత్సరం అన్ని కోర్సులు పూర్తిగా ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజి ప్రిన్సిపాల్ రాజవల్ల, ప్రొఫెసర్ ఎస్‌వి సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ పూదూరి నవీన్‌గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మద్దెలమ్మదేవి దేవాలయంలో చోరి

భూదాన్‌పోచంపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త :

పురపాలక కేంద్రంలోని మద్దెలమ్మదేవి దేవాలయంలో బుధవారం రాత్రి చోరి జరిగినట్లు ఆలయ అధ్యక్షులు తెలిపారు. ఉదయం స్వీపర్ అందాలు యదావిధిగా దేవాలయ శుభ్రపచడానికి వెళ్లగా తాళాలు పగలకొట్టి ఉండడంతో సమావారాన్ని దేవాలయ అధ్యక్షునికి తెలిపారు. సమాచారాన్ని పోలీసులకు తెలపగా ఎస్సై సైదిరెడ్డి కేసు నమోదు చేసుకుని దేవాలయాన్ని సందర్శించి దుండగులు హుండీని పగులగొట్టి రూ.30 వేల పైచిలుకు దొంగిలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# బస్సుల కోసం ధర్నా

భూదాన్‌పోచంపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త :

బస్సులను సమయాకూలంగా నడిపి దిల్‌షుఖ్‌నగర్ నుండి రాంలింగంపల్లికి రాత్రివేళ బస్సును యదావిధిగా నడపాలని గురువారం పురపాలక కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు కోట రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ దిల్‌షుఖ్‌నగర్ నుండి రాంలింగంపల్లికి వెళ్లె బస్సును రద్దు చేయడం పట్ల పోచంపల్లితో పాటు పరిసర గ్రామ ప్రజలు, ప్రయాణికులు, ఉద్యోగులు, వ్యాపారులు ఇబ్బంది పడుతున్నారని వెంటనే బస్సును పునరుద్దరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు మంజాల మధు, జగన్, అనీల్‌రెడ్డి, బాలకృష్ణ, మహేందర్, యాదగిరి, కృష్ణ, నరేష్, అరుణ్, శివ పాల్గొన్నారు.

# ఘనంగా భోనాల పండుగ

అడ్డగూడూర్, ఆగస్టు 11 ప్రభాతవార్త :

మండలంలోని లక్ష్మీదేవికాల్వ, కోటమర్తి, అడ్డగూడూర్‌తో పాటు పలు గ్రామాల్లో ముత్యాలమ్మకు ఘనంగా భోనాలు నిర్వహించారు. గ్రామాల్లో పాడిపంటలు, పిల్లాపాపలు చల్లగుండాలని శ్రావణమాసంలో గ్రామ దేవతలకు బోనాల రూపంలో నైవేద్యం సమర్పించారు.

# నూతన ఎస్సైకి సన్మానం

మోటకొండూర్, ఆగస్టు 11 ప్రభాతవార్త :

నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించి మదుసూదన్‌ను కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎలల సంజీవరెడ్డి గురువారం మర్యాధపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ఆత్మకూర్(ఎం), ఆగస్టు 11 ప్రభాతవార్త :

మండల కేంద్రానికి చెందిన నిరుపేద వ్యక్తి యాస అంజిరెడ్డి తీవ్ర అస్వస్థతకు గురై మృతిచెందాడు. అతని కుటుంబానికి ప్రజాప్రతినిదులు, గ్రామస్తులు, స్నేహితులు, బందువులు బాసటగా నిలిచారు. రూ.లక్ష 34 వేలను స్థానిక సర్పంచ్ నగేష్, ఎంపిటిసి యాస కవిత ఇంద్రారెడ్డిలు అంజిరెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్‌కు వినతి

ఆత్మకూర్(ఎం), ఆగస్టు 11 ప్రభాతవార్త :

తెలంగాణ మలిదశ ఉద్యమకారుల చరిత్రను గుర్తించి బిజెపి అధికారంలోకి వస్తే రూ.10 వేల పెన్షన్ ఇవ్వాలని కోరుతూ బిసి రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ గురువారం ప్రజా సంగ్రామ యాత్ర చేస్తున్న బిజెపి అధ్యక్షులు బండి సంజయ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది తెలంగాణ ఉద్యమంలో అమరులయ్యారని వారి కుటుంబాలన్నింటికి న్యాయం చేయాలని పేర్కొన్నారు.

# స్వాతంత్ర యోధుల స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

మోటకొండూర్, ఆగస్టు 11 ప్రభాతవార్త :

స్వాతంత్ర యోధుల స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ఎస్సై మదుసూదన్ అన్నారు. స్వాతంత్రం సాధించి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న తర్వాత ఆజాదికా అమృత్ మహోత్సవం చేపట్టిన సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి ఎస్సై మదుసూదన్ ఆధ్వర్యంలో 200 మందితో 2కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర స్ఫూర్తిని ప్రతీ తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వీరస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘురాంరెడ్డి, పన్నాల నవీన్‌రెడ్డి, బాస్కరుని రఘునాథరాజు, ప్రజా ప్రతినిధులు, యువతీ యువకులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరిలో....**

75వ వజ్రోత్సవ వారోత్సవాల సందర్భంగా గురువారం భువనగిరి పట్టణంలో వాసవి క్లబ్ మరియు పట్టణ పోలీస్ వారి ఆధ్వర్యంలో ఫ్రీడం 2కె రన్ కార్యక్రమంలో భాగంగా జాతీయ పథాకాలను అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక హైదరాబాద్ చౌరస్త నుండి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, అడీషనల్ కలెక్టర్ దీపక్‌తివారి, ఏసిపి వెంకటరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతి గౌరవాన్ని నిలబెట్టేందుకు యువత నడుంబిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు, పట్టణ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, ఇరుకుల రామకృష్ణ, ఎడ్ల రాజేందర్‌రెడ్డి, వాసవి క్లబ్ అధ్యక్షులు మంచాల ప్రభాకర్, బల్లి సోమశేఖర్, తాటిపల్లి రవీందర్, బాస్కర్, సుగ్గుల చంద్రశేఖర్, గట్టు కృష్ణమూర్తి, రాళ్లపాటి నాగరాజు, ఎంపిటిట ఫోరం అధ్యక్షులు సామల వెంకటేశం, పట్టణ టిఆర్ఎస్ కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, పంగరెక్కల స్వామి, కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, కంచనపల్లి నర్సింగ్‌రావు, సంగడ అమర్, ఈరపాక నర్సింహ, మందడి జితెందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బొమ్మలరామారంలో....**

తెలంగాణ ప్రభుత్వం 75వ స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం గుడిబావి చౌరస్తా నుండి మైసిరెడ్డిపల్లి వరకు 2కె రన్‌ను ఎస్సై వెంకన్న ఆధ్వర్యంలో ఎంపిపి చిమ్ముల సుధీర్‌రెడ్డి జెండా ఊపి 2కె రన్‌ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ వజ్రోత్సవ వడుకలను తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని దీంట్లో అందరూ స్వచ్ఛందంగా పాల్గొని ఘనంగా జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ గూదె బాల్ నర్సింహ యాదవ్, స్థానిక సర్పంచ్ రాంపల్లి మహేష్‌గౌడ్, ఉపసర్పంచ్ నవీన్‌గౌడ్, మాజి ఉపసర్పంచ్ బేతాల శ్రీనివాసులు, ఏఎస్ఐ మధు, వైస్ ఎంపిపి గొడుగు చంద్రమౌళి, ఎంపిడిఓ సరిత, ఎంపిఓ వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ సాగర్‌రావు, స్థానిక ఉపసర్పంచ్ జూపల్లి భరత్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కుశంగల సత్యనారాయణ, సర్పంచ్ పక్కీరు బీరప్ప, కానిస్టేబుల్ జనార్దన్, స్వామి, మల్లేశ్, యువకులు పాల్గొన్నారు.

**ఆత్మకూర్(ఎం)లో...**

స్వాతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలో అధికారులు, అఖిలపక్ష నాయకులు, యువకులు, ఉద్యోగస్తులు జాతీయ జెండాలు పట్టుకుని 2కె రన్‌నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర దినోత్సవ గొప్పతనం గురించి పలువురు వివరించారు.

**భూదాన్‌పోచంపల్లిలో...**

పురపాలక కేంద్రంలోని 13వ వార్డులో గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 75వ స్వాతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా జాతీయ జెండాలను ఇంటింటికి పంపిణి చేశారు. ఈ సందర్భంగా భారతదేశ ప్రాముఖ్యతను తెలియజేయాలని ప్రతి ఇంట్లో జెండాలు ఎగురవేయాలని మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బాతిక లింగస్వామి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. పురపాలక కేంద్రంలోని కృష్ణవేణి ట్యాలెంట్ స్కూల్‌లో గురువారం 75వ స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు 75 ఆకారంలో నిలబడి దేశమాత సమైఖ్యతకు సమగ్రతకు ఖంకణబద్దులై ఉంటామని భారత్ మాతాకి జై అంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ వంగూరి పాండు, డైరెక్టర్లు హరినాథ్‌రెడ్డి, ప్రిన్సిపల్ విశ్వనాదం, స్వాతి, సంధ్యారాణి, బాష, బాను, సుమంత్, శేఖర్, లలిత, లత తదితరులు పాల్గొన్నారు.

**అడ్డగూడూర్‌లో.....**

స్వాతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా అడ్డగూడూర్ మండలంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 2కె రన్ ఎస్సై ఉదయ్‌కిరణ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రమౌళి, జెడ్పిటిసి శ్రీరాముల జ్యోతి, ఎంపిఓ ప్రేమలత, సర్పంచ్ బాలెంల త్రివేణి, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, నాయకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**నిడమనూరులో...**

స్వాతంత్య్ర వజ్రోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై వేడుకలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే నోముల భగత్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2కె ఫ్రీడమ్ రన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బొల్లం జయమ్మ, ఎంపిడివో కె. ప్రమోద్‌కుమార్, ఎస్‌ఐ శోభన్‌బాబు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోలె డేవిడ్, కేశ శంకర్, అర్వ అశోక్, బొల్లం రవి, ఎంపిటిసి నాగేంద్ర నారాయణ, కోట్ల సైదులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, రాజకీయ పక్షాల నాయకులు, యువజన, స్వచ్ఛంద సంఘాల సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు మండలానికి మంత్రి రాక

**నడిగూడెం, ఆగస్టు 11 ప్రభాతవార్త**

మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభానికి రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్ల య్యయాదవ్ వస్తున్నట్లు మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బడేటి చంద్రయ్య తెలిపారు. సిరిపురం, కరివిరాల, కా గితరామచంద్రాపురం గ్రామాల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ప్రారంభించనున్నట్లు తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సింగిల్‌విండో చైర్మన్లు, వివిధ హోదాల్లో ఉ న్న పార్టీ నాయకులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మునగాలకు చేరుకున్న పాదయాత్ర

**మునగాల, ఆగస్టు 11 ప్రభాతవార్త**

నడిగూడెం మండలం నుండి ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేపట్టిన పాదయాత్ర గురువారం మండల పరిధిలోని రేపాల గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రసిద్దిగాంచిన రేపాల లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ఉత్త మ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రేపాల, విజయరాఘవపురం, కలకోవ, మునగాల గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి దేశ అభివృద్ధికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీలో ఉన్నందుకు తాను గర్వపడుతున్నానన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ పాత్రను గుర్తు చేస్తూ మునుగోడు ఉప ఎన్నికల్లో మతతత్వ బిజెపి పార్టీ, అవినీతి టిఆర్ఎస్‌లను ఓడించేందుకు కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్దిని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప ద్మావతిరెడ్డి, ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి, వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చిపాపయ్య, ఎంపిటిసి ఉప్పుల రజిత జానకిరెడ్డి, కొప్పుల జైపాల్‌రెడ్డి, గంగుల హరిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాతంగి బసవయ్య, కాసర్ల కోటేశ్వరరావు, బచ్చు అశోక్, రేపాల, సీతానగరం గ్రామాల సర్పంచ్‌లు పల్లె రమణ వీరారెడ్డి, ఉ పేందర్, మల్సూరు, మట్టయ్య, బెజవాడ కృష్ణయ్య, బుచ్చిరెడ్డి, సోమపంగు గోపి తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మకుమారీస్‌లో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్

**కోదాడ టౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త**

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక బ్రహ్మకుమారీస్ సెంటర్‌లో జెండా వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సం దర్భంగా విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి గోపతి గోపయ్య, బికె లక్ష్మిలు మాట్లాడుతూ దేశానికి సామాజికంగా, ఇతరత్రా స్వాతంత్ర్యం వచ్చిందని, మన ందరినీ ఆధ్యాత్మికం వైపు మనస్సు పెట్టి ఆత్మికంగా పరివర్తన చేసుకుని దేశాన్ని స్వర్గమయం చేసుకోవాలని స్వయం పరమాత్ముడు సందేశానిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ తిప్పెన నరేష్, విద్యార్థులు, బ్రహ్మకుమారీస్ సభ్యులు పాల్గొన్నారు.

## వినూత్న రీతిలో నిరసన

**మునగాల, ఆగస్టు 11 ప్రభాతవార్త**



సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత రోజులుగా తహసీల్దార్ కార్యాలయం ముందు విఆర్ఎలు చేపట్టిన సమ్మె కొనసాగింది. గురువారం విఆర్ఎల సమ్మెలో భాగంగా నర్సింహపురం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో విఆర్ఎల సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఇచ్చిన హామీలను మరచి నిద్రావస్థలో ఉన్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా కుంభకర్ణుడి వేషధారణలో ఉన్న వ్యక్తికి వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అసెంబ్లీ వేదికగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు వున్నం వెంకయ్య, కుంభకర్ణుడి వేషధారణలో ఉన్న డాక్టర్ గుంటి పిచ్చయ్య, విఆర్ఎల సంఘం మండల అధ్యక్షుడు గట్టు ఉపేందర్, ప్రధాన కార్యదర్శి తాళ్లపాక వెంకటనారాయణ, ఉపాధ్యక్షులు లంజపల్లి వెంకయ్య, వి ఆర్ఎలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాల స్వీకరణ

**నడిగూడెం, ఆగస్టు 11 ప్రభాతవార్త**

2021-22 విద్యా సంవత్సరంలో ఆన్‌లైన్ క్లాసుల్లో జిల్లా వ్యాప్తంగా మొదటి విడతగా కరివిరాల మోడల్ స్కూల్, సిరిపురం ఉన్నత పాఠశాల సైబర్ కాంగ్రెస్‌కు ఎంపికయ్యాయి. సైబర్ కాంగ్రెస్ గ్రాండ్ ఫినాలే సమావేశంలో కలెక్టర్ పటేల్ హే మంత్ కేశవ్, ఎస్పీ రాజేంద్రప్రసాద్, డీఈవో అశోక్ చేతుల మీదుగా ప్రిన్సిపాల్ షరీఫ్, ప్రధానోపాధ్యాయుడు మోతీలాల్ గురువారం ప్రశంసా పత్రాలను స్వీకరించారు. సైబర్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్న వరలక్ష్మి, ప్రసన్న, గైడ్ టీచర్ శౌరి తదితరులు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. మెమొంటోలను అం దజేశారు. సైబర్ కాంగ్రెస్‌కు ఎంపిక కావడం పట్ల ఆయా పాఠశాలల ఉ పాధ్యాయులు హర్షం ప్రకటించారు.

## 75 ఆకారంలో విద్యార్థుల ప్రదర్శన

**నడిగూడెం, ఆగస్టు 11 ప్రభాతవార్త**



దేశానికి స్వాతంత్ర్యం సిద్దించి 75 సంవత్సరాలు పూర్తి అయిన సం దర్బంగా స్థానిక శ్రీ సాయి పబ్లిక్ స్కూల్‌లో గురువారం విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శన ఆకట్టుకుంది. జాతీయ జెండా 75 ఆకారంలో వి ద్యార్థులు ప్రదర్శన చేపట్టారు. స్వాతంత్రోద్యమ చరిత్రపై ప్రతి ఒ క్కరికీ అవగాహన ఉండాలని కరస్పాండెంట్ బుస్సా మహేష్, ప్రిన్సిపాల్ బుస్సా సులోచన కోరారు. చక్కగా ప్రదర్శన నిర్వహించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉ పాధ్యాయులు లక్ష్మి, వీరయ్య, నాగుల్‌మీరా, నాగమణి, రమ్య తదితరులు పా ల్గొన్నారు.

## ఫ్రీడమ్ రన్ విజయవంతం

**మునగాల, ఆగస్టు 11 ప్రభాతవార్త**

స్వతంత్ర భారత్ వజ్రోత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గురువారం ఫ్రీడమ్ రన్‌ను నిర్వహించారు. నాగార్జున రైస్ మిల్లు నుండి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వరకు నిర్వహించిన ఫ్రీడమ్ రన్‌లో పాఠశాల విద్యార్థులు, అధికారులు ఫ్రీడమ్ రన్‌లో పాల్గొని నినాదాలు చేశారు. వజ్రోత్సవాల ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐ ఆంజనేయులు, ఎస్ఐ బాలునాయక్, ఎంపిడివో వెంకటేశ్వర్లు, ఎఎస్ఐ కృష్ణమూర్తి, మల్సూర్, సర్పంచ్ చింతకాయల ఉపేందర్, కార్యదర్శి శ్వేత, బిజెపి మండల అధ్యక్షుడు భద్రంరాజు కృష్ణప్రసాద్, చిల్లంచర్ల ప్రభాకర్‌రావు, కాంసాని కృష్ణమూర్తి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంధ, యువజన సంఘాల సభ్యులు, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

**చిలుకూరులో....**



ఎంతో మంది మహనీయుల త్యాగఫలంతోనే దేశానికి స్వాతంత్ర్యం సిద్దించిందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన 2కె ఫ్రీడమ్ రన్ కార్యక్రమాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 1.20 కోట్ల మందికి జాతీయ పతాకాలు పంపిణీ చేసిందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇంకా కొన్ని ప్రాంతాల్లో వివక్షత, వెనుకబాటుతనం ఉందని దాన్ని రూపుమాపాలంటే గొప్ప సంకల్పంతో సిఎం కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. స్వరాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు, ప్రతి ఒక్కరి ము ఖంలో చిరునవ్వు ఉండాలనేదే కెసిఆర్ ఆకాంక్ష అన్నారు. స్వాతంత్ర్య స్ఫూర్తిని నేటి తరానికి అందించాల్సిన గురుతర భాద్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపిడివో ఈ దయ్య, రూరల్ సిఐ దుర్గాప్రసాద్, ఎస్ఐ శ్రీనివాస్‌యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్ధన్, సర్పంచ్ వెంకటేశ్వర్లు, పాషా, అంబాల వెంకట్, లింగరాజు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ రూరల్:**

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో బిజెపి దళిత మోర్చా ఉపాధ్యక్షుడు వంగాల పిచ్చయ్య ఆధ్వర్యంలో జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ కా ర్యక్రమంలో నాయకులు కనగాల నారాయణ, వంగవీటి శ్రీనివాసరావు, మునగాల శ్రీనివాస్, కొదుమూరి ఈశ్వరరావు, భాస్కరచారి, దేవనూరి లక్ష్మి, కుమ్మరి నాగరాజు, రాములమ్మ, అన్వర్‌బేగం, వెంకటేశ్వరరావు, చిర్రా సుశీల, సాయమ్మ, వంగాల వెంకటమ్మ, సరోజినమ్మ, కమలమ్మ, గామమ్మ తదితరులు పాల్గొన్నారు.

**నడిగూడెంలో...**

స్వతంత్ర భారత్ వజ్రోత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన నడిగూడెంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గురువారం ఫ్రీడమ్ రన్‌ను నిర్వహించారు. సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కెజిబివి, బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు, అధికారులు ఫ్రీడమ్ రన్‌లో పాల్గొన్నారు. నినాదాలు చేశారు. వజ్రోత్సవాల ప్రాధాన్యతను తెలియజేశారు. జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ జడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు, ఎస్ఐ ఎం. ఏడుకొండలు మాట్లాడుతూ జాతీయ జెండా రూపకల్పన చేసిన నడిగూడెం కోటకు ఎంతో సుధీర్ఘ చరిత్ర ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపిడివో యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డి, ఉపసర్పంచ్ నసీమా, సర్పంచ్‌లు దేవబత్తిని వెంకటనర్సయ్య, యాతాకుల వీరస్వామి, జలీల్, పిఇటిలు నాగేశ్వరరావు, సుధ, కరిష్మా, క్రాంతికుమార్, ఏపూరి సుధీర్, సత్యనారాయణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

**అనంతగిరిలో..**

జాతీయ సమైక్యత, దేశ సమగ్రతను దేశ ప్రజలంతా కాపాడాలని ఎస్ఐ కె. సత్యనారాయణగౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు, కృష్ణారెడ్డి, పంచాయితీరాజ్ ఎఈ హర్ష, ఎంపిడివో శ్రీనివాసరావు, ఎంపీవో నాగేశ్వరరావు, అంజియాదవ్, కొండయ్య, పాల్గొన్నారు. ఫ్రీడమ్ 2కె రన్‌లో పాల్గొన్న వారికి ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అల్పాహారం అందజేశారు.

## నియోజకవర్గ ప్రజలను బానిసలుగా చూస్తున్న టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్

**మర్రిగూడ, ఆగస్టు 11 ప్రభాతవార్త**

మునుగోడు నియోజకవర్గ ప్రజలను బిజెపి, టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు బానిసలుగా చూస్తున్నారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి జక్కలి ఐలయ్యయాదవ్ ఆరోపించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు 93 శాతం ఉన్న పేద వర్గాల నుండి ఏ ఒక్కరు ఎమ్మెల్యేగా కాలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క టిడిపి నుండి మినహా ప్రధాన పార్టీ నుండి ఒక్క బిసి అభ్యర్థికి కూడా ఇప్పటి వరకు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కూడా ఇవ్వలేదని, ఇది ప్రజలు గమనించాలన్నారు. మూడుసార్లు నియోజకవర్గం నుండి పోటీ చేసే అవకాశం ఇస్తే మూడుసార్లు టిడిపి బిసిలకే అవకాశం ఇచ్చిందని, టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్‌లు ఇంత వరకు బిసిలకు అవకాశం ఇవ్వలేదన్నారు. ఈ సమావేశంలో టిడిపి మండల అధ్యక్షుడు దోమల వెంకటయ్య, పగడాల లింగయ్య, పుప్పాల యాదయ్య, ఈద కృష్ణ, కాసర్ల అ ంజయ్య, ఏలే అయ్యప్ప, కొలను వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించేలా సమావేశాలు ఉండాలి

**మునుగోడు, ఆగస్టు 11 ప్రభాతవార్త**

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై, వాటిని పరిష్కరించేలా సమావేశాలు ఉండేలే తప్ప ఇలా నామమాత్రంగా సమావేశాలు నిర్వహించడం ఎందుకని ప్రజలు మండిపడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారకంగా నిర్వహించే 75వ స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకలను ప్రతి ఒక్కరు భాగస్వాములై పకడ్బందీగా విజయవంతం చేయాలని, మండలంలోని ఎంపిటిసి కోటాలో మంజూరు అయిన అభివృద్ధి కార్యక్రమాలను నిధులతో తక్షణమే పనులు చేపట్టాలని లేని యెడల నిధులను ప్రభుత్వం వెనక్కి తీసుకుంటుందని ఎంపిపి స్వామి యాదవ్, ఎంపీడీవో యాకూబ్‌నాయక్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కర్నాటి స్వామియాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశంలో సాదాసీదాగా సాగింది. ఈ సమావేశంలో గ్రామపంచాయితీలలో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్, ఉపాధి హామీ, హరితహారంలో నాటిన మొక్కల సంరక్షణ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు తదితర అంశాలపై సంబంధిత అధికారులు, సర్పంచ్‌ల ఎదుట వారి వెంట తెచ్చుకున్న సమాచారాన్ని చదివి వినిపించారు.

## కొనసాగుతున్న రాధమ్మ భూపోరాట దీక్ష

**మర్రిగూడ, ఆగస్టు 11 ప్రభాతవార్త**

తన భూమిని తనకు ఇప్పించి న్యాయం చేయాలని కోరుతూ మండల పరిధిలోని శివన్నగూడ గ్రామానికి చెందిన గోల్కొండ రాధమ్మ స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా చేపట్టిన భూ పోరాట దీక్ష గురువారం 37వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామానికి చెందిన అగ్రవర్ణాల వారు అక్రమంగా తన భూమిని రిజిస్ట్రేషన్ చేసుకుని తనను ఇబ్బందులకు గురి చే స్తున్నారని, ఈ విషయమై అధికారులు కూడా అక్రమార్కులకే వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని దీక్షా శిబిరంలో పాల్గొన్న సందర్భంగా ఆమె పే ర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భిక్షంరెడ్డి, బూడిద సరేష్, ఏర్పుల యాదయ్య, రామలింగచారి, కళ్లెం యాదిరెడ్డి, బిఎస్పీ నాయకులు నక 2 కృష్ణ, గౌంరాపు యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం

**చిట్యాల రూరల్, ఆగస్టు 11 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఎలికట్టె గ్రామానికి చెందిన టిఆర్ఎస్ యువజన నాయకుడు ఉయ్యాల ప్రశాంత్‌గౌడ్ సోదరి చిట్యాల మున్సిపల్ కేంద్రానికి చెందిన ఉయ్యాల విద్య మునుగోడు మండలం ఊకొండి గ్రామానికి చెందిన బోయపల్లి నరేష్‌గౌడ్‌ల వివాహం గురువారం శ్రీలక్ష్మి గార్డెన్స్‌లో జరిగింది. ఈ వివాహ వేడుకకు భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గొలనుకొండ దశరథ, మాజీ సర్పంచ్ సుంకరి యాదగిరి, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజు, ఉయ్యాల మల్లేశం, ఉయ్యాల కృష్ణయ్య, పంతంగి కరుణాకర్, దంతూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలి

**చిట్యాల, ఆగస్టు 11 ప్రభాతవార్త**

అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఉన్న వారికి ఇల్లు కట్టుకోవడానికి తగిన ఆర్థిక సహాయం అందించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో పేదల సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో గురువారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు వెంటనే పూర్తి చేసి పేదలకు పంపిణీ చేయాలని కోరారు. పేదలకు ఇండ్ల స్థలాల కొరకు కొనుగోలు చేసిన భూములను రైతు వేదికలకు, పల్లె ప్రకృతి వనాలకు, ఇతర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలకు కేటాయించడం అన్యాయమని విమర్శించారు. అర్హత కలిగిన వారందరికీ పెన్షన్లు మంజూరు చేయడంతో పాటు తెల్ల రేషన్ కా ర్డులు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. లేని పక్షంలో రాజకీయాలకతీతంగా ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య, మండల నాయకులు పామనగుల్ల అచ్చాలు, జిట్టా సరోజ, రుద్రారపు పెద్దులు, శీలా రాజయ్య, గుడిసె లక్ష్మీనారాయణ, అక్కనపల్లి నాగయ్య, ఎండి. నజీరుద్దీన్, పోకల బక్కమ్మ, ఎట్టమ్మ, వెంకన్న తదితరులు పా ల్గొన్నారు.

## జెల్లా శాంతమ్మకు ఘన నివాళులు



జెల్లా శాంతమ్మకు నివాళులర్పిస్తున్న దృశ్యం.

నల్లగొండ అర్బన్, ఆగస్టు 11 ప్రభాతవార్త

సీనియర్ జర్నలిస్టు జెల్లా నాగేశ్వర్ మాతృమూర్తి జెల్లా శాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో గురువారం జరిగిన దశదిన కార్యక్రమంలో రాష్ట్ర షీప్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జెల్లా నాగేశ్వర్‌ను ఓదార్చారు. ఈకార్యక్రమంలో కట్టంగూర్ ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య,సందీప్, వంగాల ప్రశాంత్ యాదవ్, కుంటిగొర్ల లింగయ్య, యాదవ్, మొగుదాల రాంబాబు,రామన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సమీక్ష



భువనగిరి, ఆగస్టు 11 ప్రభాతవార్త :

75వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కొత్త కలెక్టరేట్ ఆవరణలోనే నిర్వహించడం జరుగుతుందని తమ తమ శాఖలు తమ శాఖ ద్వారా స్టాల్స్ ఏర్పాటు చేయాలని, పాఠశాల పిల్లలతో సాంస్కృతిక కార్యక్రమాలు జిల్లా విద్యా శాఖతో ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. రుణాలు, ఆస్తుల పంపిణి సంబందించి సంబందిత శాఖలు ముందుకు నివేధిక తయారు చేసుకోవాలని, ముఖ్య అతిథి సమక్షంలో వాటిని లబ్దిదారులకు అందజేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని, వైద్య ఆరోగ్య శాఖ తమ టీంతో సిద్దంగా ఉండాలని, అగ్నిమాపక శాఖ వారు ప్రజలకు అవగాహన కల్పించేందుకు డెమో నిర్వ హించాలని, విద్యుత్‌కు అంతరాయం లేకుండా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అడీషనల్ కలెక్టర్ దీపక్‌తివారి, జెడ్పి సిఈఓ కృష్ణారెడ్డి, కలెక్టరేట్ ఏఓ నాగేశ్వరచారి, ఏసిపి వెంకట్‌రెడ్డి, సిపిఓ మాన్య నాయక్, ఈడి ఎస్సి డెవలప్మెంట్ ఎం.జైపాల్‌రెడ్డి, ఈడి ఎస్సి కార్పొరేషన్ శ్యామ్‌సుందర్, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా పంచాయతీ అధికారి సునంద, డిఈఓ నారాయణరెడ్డి, జిల్లా వైద్య శాఖ అధికారి మల్లిఖార్జున్, మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డి, చౌటుప్పల్ ఆర్‌డిఓ సూరజ్‌కుమార్, విద్యుత్ శాఖ, ఫైర్, సంబందిత అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జడ్‌పి చైర్మన్‌కు మాతృవియోగం

నార్కట్‌పల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త



నల్లగొండ ప్రజాపరిషత్ చైర్మన్ , నార్కట్‌యపల్లి జడ్‌పిటిసి బండ నరేందర్ రెడ్డి తల్లి బండ పిచ్చమ్మ అనారోగ్య కారణంతో బుధవారం రాత్రి అకాల మృతి చెందారు.జడ్పీ చైర్మన్‌కు మాతృవియోగం కలిగిందని తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గురువారం నక్కలపల్లిలోని వారి నివాసానికి వెళ్ళి మతదేహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అశ్రునయనాల మధ్య ఆమె అంతిమ యాత్ర గురువారం మధ్యాహ్నం నిర్వహించారు.నివాళులు అర్పించిన వారిలో తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మాజి పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య, శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి,నల్లమోతు భాస్కర్‌రావు, నోముల భగత్, మాజి శాసన సభ్యులు వేముల వీరేశం, మాజి ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, పూజర్ల శంభయ్య, మాలె శరణ్య రెడ్డి , గుత్తా జితేందర్ రెడ్డి, యడవెల్లి విజయేందర్, స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వివిధ మండలాల ఎంపిపి జడ్‌పిటిసి, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి

ఎస్పీ రెమా రాజేశ్వరీ

నల్లగొండ టౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త:



మారుతున్న కాలానికి అనుగుణంగా రోజురోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, మహిళల భద్రత, ఆకతాయిల వేదింపుల నుండి మహిళల రక్షణ కొరకు పోలీస్‌శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎస్పీ రెమా రాజేశ్వరీ తెలిపారు. గురువారం పట్టణంలోని కలెక్టరేట్‌లోని ఉదయాధిత్య భవన్‌లో ఉమెన్స్ సేఫ్టీవింగ్, విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్రంలో గత 10నెలల నుండి జిల్లాలోని 52పాఠశాలల నుండి 104 మంది సైబర్ అంబాసిడర్‌గా విద్యార్థినులను, 52మంది ఉపాధ్యాయులను సభ్యులుగా ఎంపిక చేసి వారికి ఆన్‌లైన్ ద్వారా ఉమెన్స్ సేఫ్టీవింగ్ షీటీం వారు నైపుణ్యం గల సైబర్ శిక్షకుల ద్వారా సైబర్ నేరాలపై వాటి వల్ల కలిగే నష్టాలు వాటిని ఏలా ఎదుర్కొవాలి, తమ తోటివారికి సైబ ర్ నేరాల పట్ల అవగాహన వల్ల కలిగే నష్టాలను వివరించే విధంగా శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో ప్రతిభకనబర్చిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, మెమోంటోలను అందజేశారు. పోలీస్‌శాఖ మహిళల కొరకు పటిష్టమైన నిఘా, షీటీమ్స్ ఏర్పాటు ద్వారా ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థినిలు, యువతులకు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటుందని తెలిపారు. విద్యార్థినులు సామాజిక మాద్యమాలైన ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టా గ్రాం వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని పోటోలు, వీడియోలను పోస్టు చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబందించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ, నోడల్ ఆఫీసర్, అడిషనల్ ఎస్పీ అశ్వక్, డిఈఓ బిక్షపతి, షీటీం ఇన్‌చార్జ్ రాజశేఖర్‌గౌడ్, సిబ్బంది, ఉపాధ్యాయులు గలరు.

## దేశాన్ని అభివృద్దిపథంలో నడిపించిన ఘనత కాంగ్రెస్‌దే: ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



పాదయాత్రలో మాట్లాడుతున్న ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నడిగూడెం, ఆగస్టు 11 ప్రభాతవార్త

భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చి దేశాన్ని అభివృద్దిపథంలో నడిపించిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని మాజీ టిపిసిసి అధ్యక్షుడు, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి మండలంలోని కేశవాపురం, కరివిరాల, రామచంద్రాపురం గ్రామాల్లో నిర్వహించిన ఆజాదీ కా అమృత్ మహోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పాదయాత్రలో ఆయన మాట్లాడారు. కోదాడ మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డితో కలిసి ఆయన పాదయాత్ర చేపట్టారు. దేశంలో ప్రాజెక్టులు, పరిశ్రమలు నిర్మించి విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా, రాజీవ్‌గాంధీలు దేశం కోసం ప్రాణాలర్పించారన్నారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టుల ఫలితంగా లక్షలాది మంది రైతులకు ప్రయోజనం కలిగిందన్నారు. ప్రజాసేవకే తమ జీవితాన్ని అంకితం చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. తాను కోదాడ ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్నప్పుడు వేల కోట్ల రూపాయలు వెచ్చించి మోడల్ స్కూల్స్, సబ్ స్టేషన్లు, ఎత్తిపోతల పథకాలు, ఇందిరమ్మ ఇళ్లు, సిసి రోడ్లు నిర్మించడంతో పాటు పక్కా పనులు చేపట్టినట్లు తెలిపారు. సస్పెన్షన్‌కు గురైన కరివిరాల సర్పంచ్ గుర్రం నీలిమా గాంధీ, కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడం సరైంది కాదన్నారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిఆర్‌ఎస్ పాలన పట్ల ప్రజలు విశ్వాసం కోల్పోయారన్నారు. అవినీతితో కూరుకుపోయిన ప్రభుత్వాలకు ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చెవిటి వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్, భిక్షపతి, ప్రభాకర్‌రెడ్డి, నాగయ్య, శేఖంరెడ్డి, పుల్లయ్య, ఉపేందర్, రవి, సుబ్బారావు, అర్జున్‌రావు పాల్గొన్నారు.

## ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా కఠినంగా శిక్షించాలి: ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



ప్రేమోన్మాది చేతులో కత్తిపోట్లకు గురైన అమ్మాయిని పరామర్శిస్తున్న భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ టౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త:

నల్లగొండ పట్టణంలో ఫారెస్టు పార్కులో ప్రేమోన్మాది చేతిలో కత్తిపోట్లకు గురైన అమ్మాయిని పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందతున్న గురువారం భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిందితుడిని శిక్షించేందుకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టును ప్రభుత్వం ఏర్పాటు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా డ్రగ్స్, గంజాయి లభిస్తుందని వాటిని నిర్మూలించకపోవడంతో యువత పక్కదారి పడుతున్నారన్నారు. మహిళలు, యువతులపై దారుణాలు జరగకుండా షీటీమ్స్, పోలీసులు సమర్ధవంతంగా పనిచేయాలన్నారు. మహిళ కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి చికిత్సకు అయ్యే ఖర్చును ఆసుపత్రి సిబ్బంది ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణాధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డి, జడ్పీటిసి వంగూరి లక్ష్మయ్య, నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు గలరు. అదేవిధంగా నల్లగొండ మండలంలోని దోమలపల్లి గ్రామానికి చెందిన గాదె ముత్తయ్య ఈనెల 9న రాత్రి పురుగులమందు సేవించి ఆత్మహత్య చేసుకున్న కారణాలను తెలుసుకుని ముత్తయ్య మరణానికి కారకులైన దోషులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దోమలపల్లి గ్రామంలో గతంలో ఇందిరమ్మ ఇండ్లను కట్టించి పేదలకు పంచితే ఆ ఇండ్లను ఆక్రమించుకునేందుకు ఆగ్రకులాల నాయకులు కులంపేరుతో దూషించి, అక్రమ కేసులు బనాయించడంతో అవమానాన్ని భరించలేక ముత్తయ్య ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. ముత్తయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మనోధైర్యం చెప్పి ఆర్థిక సహాయంగా రూ.50వేలు అందజేశారు.

## రాఖీ పౌర్ణమీ శుభాకాంక్షలు: శాసనమండలి చైర్మన్ గుత్తా

నల్లగొండ టౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త:

రాఖీ పౌర్ణమీ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు తెలంగాన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అన్నచెల్లెళ్ళు, అక్క తమ్ముళ్ల మధ్య అనుబంధం, అప్యాయతకు ప్రతిరూపం రక్షాబంధన్ అన్నారు. రాఖీ పండుగను అందరూ ఆనందోత్సవాలతో ఉల్లాసంగా జరుపుకోవాలని సూచించారు.